ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ADVERTISING HERE
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609, Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
గురువారం 17 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 203 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

### ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం..
పంజాబ్, హర్యానా ప్రభుత్వాలపై సుప్రీం సీరియస్!



CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## టెక్నాలజీ రంగంలో పెట్టుబడుల
# ఆకర్శణే లక్ష్యం

స్టెరిలైట్ కంపెనీతో టీ ఫైబర్ ఎంవోయు
వందలాది మంది యువతకు శిక్షణకు అవకాశం
మొబైల్ కాంగ్రెస్‌కు హాజరైన మంత్రి శ్రీధర్ బాబు

**న్యూఢిల్లీ,అక్టోబర్16**
:స్టెరిలైట్ కంపెనీతో టీ ఫైబర్ ఎంవోయు కుదుర్చుకుందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. దీని వల్ల వందలాది మంది యువత శిక్షణ పొందబోతున్నారని తెలిపారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న వారు.. టెలికాం రంగంలో ఉపాధి లభిస్తుందని చెప్పారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఆసియాలోనే బిగ్గెస్ట్ టెక్ ఇవెంట్ ఇండియా మొబైల్ కాంగ్రెస్ -2024 సదస్సును మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సదస్సుకు 10 మంది ప్రతినిధుల బృందంతో తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు.




## అప్పుల వారసత్వానికి
# ఆద్యులు ఎవరు?

మీ హయాంలో అక్షరాలా రూ.7 లక్షల కోట్ల అప్పులు
మంత్రి కేటీఆర్ ఆరోపణలకు మంత్రి సీతక్క కౌంటర్

**హైదరాబాద్,అక్టోబర్16(అక్షరం న్యూస్):**
పదేళ్ల పాలనలో లక్షల కోట్ల అప్పులు చేశారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ లాంటి ప్రాజెక్టుల పేరుతో అందినకాడికి అప్పులు తీసుకున్నారు. ఈ లెక్కలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బయటపెట్టింది. అసెంబ్లీ సాక్షిగా అన్ని వివరాలను ప్రజల ముందు ఉంచింది. అధిక అప్పుల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో కూడా వివరించింది. అయినా కూడా తాము మ్యానేజ్ చేస్తూ ఇచ్చిన హామీలను అమలు చేస్తామని స్పష్టం చేసింది. అయితే, 10 నెలల కాంగ్రెస్ పాలనలో రూ.80వేల కోట్లకు పైగా అప్పులు చేసినట్టు మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. దీనికి మంత్రి సీతక్క కౌంటర్ ఇవ్వడంతో రాష్ట్ర అప్పులపై మరోసారి చర్చ జరుగుతోంది



# హైడ్రాకు మరిన్ని అధికారాలు

**జిహెచ్ఎంసి చట్టంలోని పలు అధికారాలు బదిలీ**
**అక్రమ నిర్మాణాలు, అనధికారిక**
**కట్టడాలకు ఇక నోటీసులు**
**హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి**

**హైదరాబాద్,అక్టోబర్16(అక్షరం న్యూస్):**
మహా నగరంలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, అనధికారిక కట్టడాలకు సంబంధించి హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. అనధికారిక భవనాల కూల్చివేత అధికారం కూడా హైడ్రాకు లభించిందన్నారు. నగరంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు జీహెచ్ఎంసీ చట్టంలోని అధికారాలను బదిలీ చేస్తూ పురపాలకశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులపై స్పందించిన కమిషనర్ రంగనాథ్.. జీహెచ్ఎంసీ చట్ట సవరణతో హైడ్రాకు పూర్తి స్థాయి అధికారాలు వచ్చాయన్నారు. ఇకపై ప్రభుత్వ స్థలాల





## అదుపుతప్పి గుంతలో పడ్డ కారు
### ఏడుగురు మృత్యువాత



## హైకోర్టులోనూ ఐఏఎస్‌లకు చుక్కెదురు

కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాల్సిందే
సొంత రాష్ట్రాల్లోనే రిపోర్ట్ చేయాలి
ఐఏఎస్ అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీ

**హైదరాబాద్,అక్టోబర్16(అక్షరం న్యూస్):**
అనుకున్నదే అయ్యింది. తెలంగాణలోనే పనిచేస్తామంటూ పట్టుబట్టిన ఆ నలుగురు ఐఏఎస్ అధికారులకు హైకోర్టు ఊహించని సూచనలు అందజేసింది. వెంటనే కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ క్యాడర్ ఐఏఎస్?లు క్యాట్ ఆదేశాలపై హైకోర్టులో లంచ్?మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆమ్రపాలి, వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, వాణీప్రసాద్??ల లంచ్?మోషన్ పిటిషన్‌ను అనుమతించిన కోర్టు మధ్యాహ్నం 2.30 గంటలకు విచారణ ప్రారంభించింది. దాదాపు 2 గంటల విచారణ తర్వాత తీర్పును రిజర్వ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అంతేకాకుండా సదరు అధికారులు తమకు కేంద్రం (డిఓపీటీ) డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ ఆదేశాల



## గత పదేళ్లలో మీరేం చేశారో గుర్తుకు తెచ్చుకోండి

బీఆర్ఎస్ పనికట్టుకుని బురద జల్లే ప్రయత్నం
ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**హైదరాబాద్,అక్టోబర్16(అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. బీఆర్ఎస్ పనికట్టుకుని బురద జల్లే పనిలో పడ్డారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆరోపించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పార్టీకి కొంత సమయం ఇచ్చే వాళ్ళమని, కానీ కేటీఆర్.. హరీష్ లు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ కనిపించడం లేదు.. ప్రతిపక్ష నాయకుడు ఎవరు అనేది అర్థం అవ్వడం లేదని ఆయన అన్నారు. గత పదేళ్ల లో మీరేం



## రైతులకు అనుకూలంగా ప్రభుత్వం

అనేక నిర్ణయాలు తీసుకున్నామన్న కోమటిరెడ్డి
దీపావళికి ముందే మిగిలిన వారికి రుణమాఫీ
మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

**నల్లగొండ,అక్టోబర్16(అక్షరం న్యూస్):**
రైతు సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ఎల్‌బీసీ బత్తాయి మార్కెట్ యార్డులో ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాన్ని



# టెక్నాలజీ రంగంలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం

అలాగే ఈ సదస్సుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్యాపిటల్ పార్ట్‌నర్‌గా తెలంగాణ రాష్ట్రం వ్యవహరిస్తుంది. ఈ సదస్సుకు హాజరైన ఐటీ మంత్రి డి.శ్రీధర్ బాబు బుధవారం మాట్లాడుతూ... టెక్నాలజీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. ఆ క్రమంలో అనేక టెలికాం సంస్థల ప్రతినిధులతో తాము సమావేశమై చర్చించామన్నారు. కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా.. ప్రత్యేకంగా టెలికామ్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీని రాష్ట్రాలు నిర్ణయం చేయవచ్చంటూ
తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టెలికాం మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ తెలియ జేయడం జరిగిందని చెప్పారు.మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా తీసుకొని.. విధానపర నిర్ణయం తీసుకొని పాలసీని ఇనిషియేట్ చేస్తామన్నారు. దీనివల్ల అనేక టెలికాం మ్యానుఫ్యాక్చరర్స్ తెలంగాణకు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అతి త్వరలో దీనిని తీసుకొచ్చే కార్యక్రమం తీసుకుంటామన్నారు. ఐటీ శాఖల మంత్రి జ్యోతిరాధిత్య సిందియా, పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఐటీ మినిస్టర్ల కాన్ఫరెన్స్‌లో తాము పాల్గొన్నట్లు తెలిపారు. ప్రభుత్వం తరపున టీ్ ÷బైర్, ఆప్టికల్ ÷బైర్ నెట్‌వర్క్‌కు సంబంధించి గ్రామంలోని ప్రతి ఇంటికి నెట్‌వర్క్ సదుపాయం కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని ఈ సందర్భంగా వారికి వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. 2014 అనంతరం భారత నెట్ అని ఫేస్ టు ఫేస్ వన్ అని కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని వివరించారు. రూ. 3 వేల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయింపు చేసుకొని అండర్ గ్రౌండ్‌లో ÷బైర్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒడర్ గ్రౌండ్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయడం తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకత అని ఐటీ మంత్రి డి.శ్రీధర్ బాబు వివరించారు. ఈ నెట్‌వర్క్ పూర్తి స్థాయిలో పూర్తి కావాలంటే నిధులు అవసరమన్నారు. ఆ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ఇబ్బందులను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళామని చెప్పారు. దాదాపు రూ. 1600 కోట్లకు పైగా నిధులు అవసరమని.. వాటిని తెలంగాణాకు కేటాయించాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. తంలో కేంద్ర ప్రభుత్వ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని తీసుకు వెళ్లారని గుర్తు చేశారు. అటవీ ప్రాంతాలకు సంబంధించి ÷బైర్



నెట్‌వర్క్ కోసం అటవీ శాఖా అనుమతులు రావాల్సి ఉందన్నారు. ఈ అనుమతుల అంశాన్ని కేంద్రం పరిష్కారం చేయాలని తాము కేంద్రాన్ని కోరామన్నారు. దీనిపై కేంద్రం సైతం సానుకూలంగా స్పందించిందని చెప్పారు. మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ సదస్సుకు 190 దేశాల ప్రతినిధులు, 3 వేల మంది పారిశ్రామికవేత్తలు, 400 మందికి పైగా ఎగ్జిబిటర్లు హాజరయ్యారు. అలాగే తమ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు దాదాపు 900 స్టార్టప్ కంపెనీలు 120 దేశాల నుంచి తరలి వచ్చాయి. ఈ సదస్సులో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామిగా వ్యవహరిస్తుంది.

# అప్పుల వారసత్వానికి ఆద్యులు ఎవరు?

.రేవంత్ కుర్చీ ఎక్కిన రోజు నుండి తెచ్చిన మొత్తం అప్పులు 80,500 కోట్లు అని, 10 నెలల్లో ఇదో రికార్డ్ అని విమర్శించారు కేటీఆర్. అప్పు తప్పు అన్నోళ్లని ఇప్పుడు దేనితో కొట్టాలని సెటైర్లు వేశారు."ఎన్నికల హామీలేవీ తీర్చలేదు. ఏ కొత్త సాగునీటి ప్రాజెక్టు కట్టలేదు. మరి ముఖ్యమంత్రి తెస్తున్న అప్పు ఏమైనట్టు? 80 వేల కోట్ల ధనం ఎవరి జేబులోకి వెళ్లినట్టు? బడా కాంట్రాక్టర్ల బిల్లులకే ధారాదత్తం చేస్తున్నారా? కమిషన్ల కోసం కక్కుర్తి పడే అప్పులు తెస్తున్నారా? అప్పు శుద్ధ తప్పు అని ప్రచారంలో ఊదరగొట్టి అవే అప్పుల కోసం ముఖ్యమంత్రి పాకులాడటమేంటి? బీఆర్ఎస్ హయాంలో అప్పులు తీసుకుని ప్రాజెక్టులు కట్టాం. ప్రతి పైసాతో మౌలిక సదుపాయాలు పెంచాం. తీసుకున్న రుణంతో దశాబ్దాల కష్టాలు తీర్చాం" అని అన్నారు కేటీఆర్. కానీ, రేవంత్ రెడ్డి తెస్తున్న అప్పుల అడ్రస్ ఎక్కడుందని ప్రశ్నించారు. రుణమాఫీ చేయకుండా, రైతుభరోసా వేయకుండా, కొత్త ప్రాజెక్టు కట్టకుండా, నెలలపాటు జీతాలు ఇవ్వకుండా, ఇన్ని వేలకోట్లు ఏమైనట్టు? ఎవరి జేబుల్లోకి వెళ్లినట్టు అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. సొంత ఆస్తులు పెంచుకోవడానికి అప్పులు చేయడం క్షమించరాని నేరం, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు పెను ప్రమాదం అంటూ విమర్శించారు. అప్పులపై కేటీఆర్ చేసిన
వ్యాఖ్యలపై మండిపడ్డారు మంత్రి సీతక్క. "తొమ్మిదన్నరేళ్లలో మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికి కొత్త అప్పులు చేయాల్సిన దుస్థితిని తీసుకొచ్చింది ఎవరు? అప్పుల వారసత్వానికి ఆద్యులు ఎవరు? మీ హయాంలో అక్షరాలా రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశారు. వాటికి కిస్తీలు, వడ్డీల కోసం ప్రతిరోజు టంచన్‌గా రూ.207 కోట్లు చెల్లించాల్సి వస్తోంది. అంటే ప్రతి నెలా సగటున రూ.6 వేల కోట్ల ప్రజాధనాన్ని మీ అప్పుల కుప్పను కడగడానికే సరిపోతుంది. అప్పుల అప్పారావు లాగా అందిన కాడల్లా అప్పులు చేసి, రాష్ట్రాన్ని తిప్పలు పెట్టి, వడ్డీలతో ఆర్థిక వ్యవస్థ నడ్డి విరిచిన మిమ్మల్ని దేనితో కొట్టాలి" అంటూ కౌంటర్ ఇచ్చారు సీతక్క. అప్పులు చాలవన్నట్లు వేల కోట్ల బకాయిలను చెల్లించలేదని, చేసిన పనులకు బిల్లులు పెండింగ్‌లో పెట్టారని మండిపడ్డారు. 5 వేలకోట్ల ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఆరోగ్య శ్రీ, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు, సర్పంచుల బకాయిలు, విద్యుత్ సంస్థలకు, ఆర్టీసీకి, గురుకుల భవనాల ఓనర్లకు అద్దె, ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిధుల పెండింగ్, ఇలా ప్రతి శాఖలో వందల కోట్ల బకాయిలు పెట్టి ఇప్పుడు బుకాయిస్తే ఏలా అని ప్రశ్నించారు."మీ నిర్వాకంతో గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ, ఈ 10 నెలల కాలంలో 18 వేలకోట్ల పంట రుణాలను ప్రజా ప్రభుత్వం మాఫీ చేసింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళల వంటింటి భారం దించేందుకు రూ.500 కే గ్యాస్ సిలిండర్, సామాన్యులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నాం. ఇప్పటికే 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ శాం. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఏర్పాటు, ఇలా ఎన్నో ప్రతిష్టాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం. అయినా మీరు అప్పులు, బకాయిలు, హామీల గురించి నీతులు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉంది" అంటూ మండిపడ్డారు సీతక్క.

# గత పదేళ్లలో మీరేం చేశారో గుర్తుకు తెచ్చుకోండి

చేశారో గుర్తుకు తెచ్చుకోండని, నేను ప్రతిపక్ష నేతగా ఉంటే.. నా వెంట ఉన్న ఆరుగురు ఎమ్మెల్సీలు లాక్కున్నారన్నారు. గంట సమయం ఇవ్వకుండా నా సెక్యూరిటీ.. బుల్లెట్ ప్రూఫ్ తీసేశారని, మళ్ళీ ఇప్పుడు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారన్నారు షబ్బీర్ అలీ. 48 మంది ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయింపులు చేసింది మీరు అని, తలసాని టీడీపీ ఎమ్మెల్యేగా ఉండి మంత్రిగా ప్రమాణం చేయించారన్నారు. అప్పుడు గుర్తు లేదా.. సిగ్గులేకుండా ఇప్పుడు మాట్లాడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. మా పార్టీ ఇప్పటి వరకు ఎప్పుడు అలా చేయలేదని ఆయన అన్నారు. బీఆర్ఎస్ హయంలో మైనార్టీలకు ఏం చేశారు, మైనార్టీలకు మెడికల్ కాలేజి ఇచ్చారా..? అని ఆయన ప్రశ్నించారు. ఇందిరమ్మ కమిటీలతో ఇండ్లు ఇచ్చేందుకు జీఓ ఇచ్చారని, సోషల్ మీడియా లో ఇందిరమ్మ కమిటీల పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ప్రచారం చేసే వాళ్లకు సిగ్గు శరం ఉండాలని, పిచ్చి మాటలు మాట్లాడకండన్నారు. మైనార్టీల కోసం183 సీట్ల లా కాలేజి ఇచ్చామని, 2 ఫార్మసీ కాలేజీలు ఇచ్చామన్నారు. కేసీఆర్ కాలేజీలు మూసేశారు.. మేము తెరిపించే పనిలో ఉన్నామన్నారు. కేటీఆర్.. హరీష్ లకు డీఎస్సీ ఎలా వేయాలి..? తెలుసా మీకు.. గ్రూప్ పరీక్షలు ఎలా పెట్టాలి అనేది తెలుసా..? మేము డీఎస్సీ..గ్రూప్స్ ఎలాంటి వివాదం లేకుండా వేస్తున్నాం..మీ కంటికి కనిపించడం లేదా..? అని షబ్బీర్ అలీ అన్నారు. అంతేకాకుండా..'తెలంగాణ నీ లూటీ చేసిన దొంగలు బీఆర్ఎస్ వాళ్ళు, దొంగల గురించి ఏం మాట్లాడాలి. గురుకులాల కి లాక్ లు వేయడం కరెక్ట్ కాదు. మూడేళ్లు కేసీఆర్ ఇవ్వలేదు బకాయిలు. బీఆర్ఎస్ నేతలు.. వెంటపెట్టుకుని తాళాలు వేయించారు. కాంగ్రెస్ నీ బదానం చేసే పనిలో బీఆర్ఎస్ ఉంది. మోడీకి రేవంత్.. నేను భయపడము, ఈడీ విచారణకు ఇద్దరం వెళ్లినం.. మమ్మల్ని వదిలేయలేదు. మీరు వెళ్ళారా ఈడీకి, కోడి గుడ్డుకు ఇచ్చే పైసలు కూడా కేసీఆర్ పెండింగ్ పెట్టిండు, మూడేళ్లు గా బిల్లులు ఇవ్వకుండా ఆపింది కేసీఆర్. మూసీపై ఇంకా డీపీఆర్ కాలేదు, మీలాగా డీపీఆర్ లేకుండా ప్రాజెక్టులు కట్టం. డీపీఆర్ కాకుండా పని చేస్తే.. మేమే మా ప్రభుత్వాన్ని అడుగుతాం' అని షబ్బీర్ అలీ అన్నారు.

# ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం..

న్యూఢిల్లీ,అక్టోబర్16: దేశ రాజధాని ఢిల్లీలో రోజు రోజుకీ వాయు కాలుష్యం పెరిగిపోతోంది. ముఖ్యంగా చలికాలంలో ఎయిర్ క్వాలిటీ లెవెల్స్ దారుణ స్థితికి పడిపోతున్నాయి. ఈ సమస్యపై సుప్రీం కోర్టు బుధవారం సీరియస్ అయింది. రాజధానిలో గాలి కాలుష్యానికి ముఖ్యకారణం హర్యాణా, పంజాబ్ రాష్ట్రాల ప్రభుత్వమే నిర్లక్ష్యమని మండిపడింది. ఇంత తీవ్ర సమస్య ఉంటే ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా?.. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతారా? అని దేశ అత్యున్నత ఢిల్లీ పొరుగు రాష్ట్రాల తీరును ఎండగట్టింది. పంజాబ్ లోని రైతులు పంట ఎండు గడ్డి (మొద్దు)ని కాల్చడం వల్ల తీవ్ర వాయు కాలుష్యం ఏర్పడుతోందని గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణ నిపుణులు చెబుతున్నా.. ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకోవలేదో? అర్థం కావడం లేదని సుప్రీం కోర్టు త్రిసభ్యధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది.ముగ్గురు న్యాయమూర్తులు.. జస్టిస్ ఎహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఎ జి మసీహ్, జస్టిస్ అభయ్ ఎస్. ఓకా లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం హర్యాణా, పంజాబ్ రాష్ట్రాలలోని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ (సిఎక్యూఎం) అధికారులని ఢిల్లీ వాయు కాలుష్యానికి బాధ్యులుగా చేసింది. "హర్యాణా, పంజాబ్ రాష్ట్రాలలో పంట ఎండు గడ్డి కాల్చడంపై నిషేధం ఉన్నా రైతులు నియమాలను పాటించకపోతే వారిని ఎందుకు శిక్షించలేదు? హర్యాణాలో అయితే 2021 నుంచి ఇప్పటి వరకు కేవలం 200 మందిపై నామమాత్రంగా చర్యలు తీసుకున్నారు. అది కూడా ఏదో చిన్న ఫైన్ విధించి చేతులు దులుపుకున్నారు. అసలు అధికారులు పనిచేస్తున్నారా?. హర్యాణా, పంజాబ్ ప్రభుత్వాలు కోర్టు ఆదేశాలు పాటించవా?.. పాటించకపోతే తాము ఏమీ చేయలేమని చెప్పాలి? ఆ తరువాత మేము చర్యలు తీసుకుంటాం. ఈ విషయంలో చీఫ్ సెక్రటరీలపై ఎవరైనా రాజకీయ ఒత్తిడి చేస్తుంటే.. మాకు తెలియజేయాలి. వారికి కూడా కోర్టు సమన్లు జారీ చేస్తుంది. వాయు కాలష్యంపై ఎందుకు చర్యలు తీసుకోలేదో? పంజాబ్, హర్యాణా చీఫ్ సెక్రటరీలు సమాధానం చెప్పాలి. ఇద్దరూ వారం రోజుల తరువాత కోర్టులో స్వయంగా హాజరుకావాలి." అని సుప్రీం కోర్టు త్రిసభ్య ధర్మాసనం వాయు కాలుష్యంపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. కోర్టు విచారణ సమయంలో ప్రభుత్వం తరుపున వాదించే పంజాబ్ అడ్వకేట్ జెనెరల్ కు న్యాయమూర్తల కోపంతో చెమటలు పట్టాయి. 2013లో పంజాబ్ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షన చట్టం తీసుకువచ్చింది. కానీ దాని అమలు ఏమాత్రం లేదని సుప్రీం కోర్టు గమనించింది. విచారణ మధ్యలో పంజాబ్ ప్రభుత్వ న్యాయవాది తమకు ఎండు గట్టి కాల్చే లొకేషన్ తెలుసుకునేందకు ఆలస్యం జరగుతోందని చెప్పగా.. న్యాయమూర్తులు మరింత ఆగ్రహం చూపించారు. భారతదేశ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో శాటిలైట్లు పంజాబ్, హర్యాణా ప్రభుత్వాలకు పొగ వచ్చే లొకేషన్ గుర్తించి వెంటనే సమాచారం అందిస్తోందని.. ఈ విషయం రికార్డుల్లో ఉన్నా.. కోర్టును మధ్య పెట్టేందుకు చూస్తారా? అని అడ్వకేట్ జెనెరల్ కు చురకలు అంటించారు. ఢిల్లీలో దసరా తరువాత వాయు కాలుష్యం పెరిగిపోయింది. పైగా త్వరలో దీపావళి రానుంది. ఈ నేపథ్యంలో రాజధానిలో టపాసులు కాల్చడం, విక్రయించడం, తయారు చేయడంపై నిషేధం ఉంది. వాహన కాలుష్యంపై కూడా ప్రభుత్వం సీరియస్ గా ఉంది. వాయు కాలుష్యం కారణంగా దేశ రాజధానిలో ప్రతీ సంవత్సరం శ్వాస సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్న బాధితుల సంఖ్య పెరిగిపోతోంది.

# రైతులకు అనుకూలంగా ప్రభుత్వం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యం పండుతుందని, రైతులు ధాన్యాన్ని ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే 24 గంటల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు చెల్లించే ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్ఎల్‌బీసీ వద్ద గతంలో బత్తాయి పండ్ల కోసం నిర్మించిన షెడ్డులో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. అనంతపూర్ తర్వాత నల్గొండ జిల్లాలోనే అత్యధికంగా బత్తాయి సాగు జరుగుతుందని, సుమారు 50,000 ఎకరాలలో బత్తాయి సాగు చేస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భాగంగా నల్గొండ జిల్లాలో 375 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి వరకే 152 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చామన్నారు. ఈ వారం చివరి వరకు అన్ని కేంద్రాలు ప్రారంభిస్తామని, కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే యంత్రాలు,తూకం యంత్రాలు, లారీలు, హమాలీల వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతులకు వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రెండు శుభవార్త లు చెప్పారు. నిడమానూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జానారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ క్రమంలో వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల రైతు భరోసా, రూ.2లక్షల రుణమాఫీ గురించి ప్రస్తావించారు. దీపావళి పండుగ కంటే ముందే మిగిలిన 4లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని తెలిపారు. త్వరలో రైతు భరోసా కూడా అందిస్తామని అన్నారు. పంటరుణం రూ.2 లక్షల కన్నా పైనున్న వారికి విడతల వారీగా డబ్బులు జమ చేస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ధాన్యం కొనుగోలు చేపడతామని.. రూ.500 బోనస్ కూడా ఇస్తున్నామని మంత్రి వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనుగుణమైన పరిపాలన అందిస్తున్నామని.. గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థలు చిన్నాభిన్నమైయ్యాని మంత్రి తుమ్మల అన్నారు. ÷ాఒఃఅతోపాటు, నల్గొండ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేసి తీరుతామని తెలిపారు. కుందురు జానారెడ్డి1982 నుంచి రాజకీయాల్లో తన చేయి పట్టుకొని నడిపించారని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. తన రాజకీయ గురువు జానారెడ్డే అని ఆయన చెప్పారు. రాష్ట్ర రాజకీయాల్లోతనను నిలబెట్టింది జానారెడ్డి అని చెప్పుకొచ్చారు.12 శాఖల మంత్రిగా పని చేసిన జానా రెడ్డి తన్ను ప్రోత్సహించారని అన్నారు. జానారెడ్డి రాజకీయం అంటే నీతి నిజాయితీ నిబద్ధతతో ఉంటాయని మంత్రి తుమ్మల చెప్పారు.



# హైడ్రాకు మరిన్ని అధికారాలు

పరిరక్షణ కోసం హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని స్పష్టం చేశారు. అలాగే కూల్చివేతలు, స్వాధీనం సహా తదితర అధికారాలన్నీ హైడ్రాకు లభించాయని రంగనాథ్ పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వల్ల హైడ్రా మరింత బలపడిందన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ చట్ట ప్రకారం, ఓఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపాలిటీలకు పురపాలక చట్టం ప్రకారం హైడ్రా నడుచుకుంటుందని తెలిపారు. తాజా ఉత్తర్వులతో రానున్న రోజుల్లో అక్రమ నిర్మాణాల పాలిట హైడ్రా మరింత దూకుడుగా వ్యవహరించ బోతున్నట్టు తెలుస్తోంది. అయితే, ఇటీవల కొన్ని నిర్మాణాల కూల్చివేతల విషయంలో కోర్టుల నుంచి యథాతథ స్థితి కొనసాగించాలన్న ఆదేశాలు ఉన్న నేపథ్యంలో కొంత ఆచితూచి వ్యవహరిస్తోంది. ప్రస్తుతం కోర్టులు స్టే ఇచ్చిన నిర్మాణాల జోలికి వెళ్లకుండా గతంలో కూల్చివేతల ఆదేశాలున్న వాటిపై హైడ్రా దృష్టి సారిస్తోంది.

# హైకోర్టులోనూ ఐఏఎస్‌లకు చుక్కెదురు

ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వానికి వెంటనే రిపోర్ట్ చేయాలని సూచనలు ఇచ్చింది. మీ అభ్యర్థనపై కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ అనుకూలమైన తీర్పు ఇవ్వకపోతే కోర్టుకు రావటం సరికాదని తెలిపింది. ఒకవేళ మీ పిటీషన్ డిస్మిస్ చేస్తే మళ్లీ కోర్టుకే వస్తారని, పని చేసేందుకు ఎక్కడ అవకాశం కల్పిస్తే అక్కడకు వెళ్లి పని చేయాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. వీటిపై విచారణ తర్వాత చేస్తామని తెగేసి చెప్పేసింది. ఫలితంగా తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో అఖిల భారత సర్వీస్ అధికారుల కేటాయింపులపై డీఓపీటీ ఆదేశాలకు అనుగుణంగా అలాటెడ్ రాష్ట్రాల్లో రిపోర్టు చేయాల్సిన తప్పని పరిస్థితి నెలకొంది.రొనాల్డ్‌రోస్, శివశంకర్, హరికిరణ్, ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ డీఓపీటీ ఉత్తర్వులపై తెలంగాణ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.తాము ఉన్న క్యాడర్ లోనే పనిచేస్తామని, బదిలీలు లేకుండా కొనసాగించాలని కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. విచారించిన క్యాట్, డీఓపీటీ ఉత్తర్వులను నిలిపేసేందుకు నిరాకరించింది. దీంతో బుధవారం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసి అత్యవసరంగా విచారించాలని కోరారు. ఫలితంగా తీర్పును రిజర్వు చేస్తూ న్యాయస్థానం ప్రత్యేక సూచనలు ఇచ్చింది. మరోవైపు కేటాయించిన రాష్ట్రాల్లో చేరేందుకు డీఓపీటీ గడువు నేటితో తీరనుంది.జస్టిస్ అభినంద్ కుమర్ శావిలి బెంచ్ పిటీషన్లను విచారించింది. కేంద్రం తరఫున న్యాయవాది వాదిస్తూ ఏ అధికారి ఎక్కడ పని చేయాలో చెప్పే అధికారం కోర్టుకు లేదన్నారు. సివిల్ సర్వీస్ అధికారులు పూర్తిగా కేంద్రం అధీనంలో పనిచేస్తారని, ఈ మేరకు కేంద్రంలోని సీనియర్ అధికారులే వీరి పోస్టింగ్లులపై నిర్ణయాలు తీసుకుంటారన్నారు. విచారణ సమయంలో హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అధికారులు ప్రజా సేవ కోసమే ఉన్నారని, ఎక్కడ పోస్టింగ్ ఇస్తే అక్కడే పనిచేయాలని సూచించింది.

# అదుపుతప్పి గుంతలో పడ్డ కారు

**మెదక్,అక్టోబర్16(అక్షరం న్యూస్)**

జిల్లాలోని శివంపేటలో బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురు వ్యక్తులు మృతి చెందారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు బాలికలు ఉన్నారు.ఉసిరికపల్లి వద్ద వేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి రహదారిపైన ఉన్న గుంతలో పడి గాల్లోకి ఎగిరిపడింది. దీంతో రోడ్డు పక్కనే ఉన్న చెట్టును కారు ఢీకొట్టి.. కాల్వలోకి పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యక్తులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్ తీవ్ర గాయాల పాలయ్యారు. ఉసిరికపల్లి నుంచి వెల్దుర్తి వరకు రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతులను పాముబండ తండా, రత్నాపూర్, తాళ్లపల్లి వాసులుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# విపక్షనేతగా కెసిఆర్ వైఫల్యం

### కనీస మర్యాద పాటించడంలో విఫలం

### అధికారం లేకపోతే బయటకు రాని వైనం




హైదరాబాద్,అక్టోబర్16: కెసిఆర్ తీరు ఎవరికీ అర్థం కావడం లేదు. ప్రతిపక్ష నేతగా ఉన్నా ప్రజల్లోకి రావడం లేదు. అంతా కొడుకు, అల్లుడు చూసుకుంటున్నారు. అధికారం కోల్పోవడంతో ఇక ప్రజలతో తనకేమి పని అన్న ధోరణిలో ఉన్నట్లుగా ఉన్నారు. బిఆర్ఎస్ కూడా విమర్శలే లక్ష్యంగా పని చేస్తోంది. తమ హయాంలో భ్రష్టు పట్టించిన అంశాలకు సమాధానాలు చెప్పడం లేదు. వారసత్వంగా అందించిన సమస్యలపైనా చర్చించడం లేదు. ప్రతిరోజూ కెటిఆర్, హరీష్ రావులు అనేక సమస్యలు ప్రస్తావిస్తూ దాడి చేస్తున్నారు. ఇవన్నీ పదేళ్లుగా తమ హయాలంలో ఉన్నవే అని గుర్తించ లేక కాదు. తప్పులను రేవంత్ ఖాతాలో వేయాలన్న దుర్బుద్ధి తప్ప మరోటి కాదు. అదే సమయంలో ఎర్రవెల్లి ఫామ్ హౌజ్‌లో కెసిఆర్ విశ్రాంతి కొనసాగిస్తున్నారు. తొలినాళ్లలో ప్రగతి భవన్‌లో ఒక్కనాడు కూడా సామాన్యుల కు ప్రవేశం లేకుండా చేశారు. అలాంటి కేసిఆర్‌కు ప్రజల మీద హఠాత్తుగా ప్రేమ పుట్టుకు వచ్చింది. అధికారం పోయిన వెంటనే ఎర్రవెల్లికి బస్సులు వేసుకుని సామాన్యులు తమకుతాముగా పరుగెత్తుకుంటూ వచ్చారు. వారిని సాదరంగా ఆహ్వానించి భోజనాలు పెట్టించారు. ఓటమి చెందినా హుందాగా స్వీకరించలేక పోయారు. పదేండ్ల పాటు తనకు అధికారం చేయడానికి అవకాశం ఇచ్చిన ప్రజలకు కనీసం ధన్యవాదాలు తెలియజేయలేదు. ప్రజాతీర్పును స్వీకరిస్తున్నానని ప్రకటించలేదు. విజయం సాధించిన కాంగ్రెస్‌కు నోటిమాటగా నైనా శుభాకాంక్షలు తెలియజేయలేదు. సాధారణంగా కొత్త ముఖ్యమంత్రి ఎవరైనా దిగిపోతున్న సిఎం శుభాకాంక్షలు, అభినందనలు తెలుపుతారు. ఆ కనీస మర్యాదను కూడా కెసిఆర్ పాటించలేదు. పది నెలలు గడిచినా కెసిఆర్ తను నిర్మించుకున్న సౌథం నుంచి ప్రజల్లోకి రావడం లేదు. ప్రజల సమస్యలను చర్చించడం లేదు. ఫామ్‌హౌస్‌కు బలవంతంగా తీసుకుని వచ్చిన వారిని మాత్రం కేసీఆర్ కలుసుకున్నారు. ఏదేమైనా కేసీఆర్ వ్యవహరించిన తీరు మాత్రం తెలంగాణ ప్రజలను కూడా అవమానించడమే. ప్రజల తీర్పు పట్ల ఆయన అసంతృప్తిగా ఉన్నా...అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. ప్రజలకోసం పోరాడే నేతగా నిరూపించుకోవాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు. విపక్ష నేతగా తన బాధ్యతను నిర్వహించాలి. మంచి సలహాలు ఇచ్చి తెలంగాణ అభివృద్ధిలో భాగం కావాలి.

## గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళన

**హైదరాబాద్,అక్టోబర్16(అక్షరం న్యూస్)**

హైదరాబాద్: అశోక్‌నగర్‌లో గ్రూప్స్ అభ్యర్థులు ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చారు. ఈ నెల 21 నుంచి జరగనున్న టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.గతంలో జరిగిన ప్రిలిమ్స్ పరీక్షలో తప్పులు, జీవో 29ను సవరించిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళన చేస్తున్న అభ్యర్థులను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటివరకు 10మందిని అదుపులోకి తీసుకొని చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం.



# ఐఎఫ్‌టియు విలీనం వాల్ పోస్టర్ ఆవిష్కరణ

## హైదరాబాదులో జరిగే విలీన సభను జయప్రదం చేయండి

## రాష్ట్ర నాయకులు తోకల రమేష్

జ్యోతి నగర్ అక్టోబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస

గోదావరిఖని ఐఎఫ్టియు ఆఫీసు లో బుధవారం హైద్రాబాద్ లో జరిగే విలీన సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈనెల 20న ఐఎఫ్టియ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా లో విలీనం జరుగుతున్నందున హైదరాబాద్ సభకు పెద్ద ఎత్తున తరలిరవాలనిఈ పోస్టర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు తోకల రమేష్ మాట్లాడుతూలి

దేశంలో కార్మిక వర్గంపై, ప్రభుత్వాల యజమానుల అణచివేత, దోపిడి పెరుగుతున్నది. కార్మిక వ్యతిరేక విధానాలు తీవ్రంగా ముందుకు వస్తున్నాయి. ఆర్థిక దోపిడీయే కాకుండా, మత ఉన్మాద దృక్పథంతో ఫాసిస్టు విధానాలతో మోడీ ప్రభుత్వం ముందుకు వస్తున్నది. కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నది. కార్మికవర్గ ఐక్యతకూ, సమిష్టి ఉద్యమానికి దేశవ్యాపిత సంఘ నిర్మాణానికీ %×ఖీఖ% పరితపించింది. నిర్దేశించుకున్న లక్ష్యాలతో కొనసాగే దేశవ్యాపిత కార్మిక సంఘం కోసం అన్వేషించింది. తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, బెంగాల్, బీహార్, ఢిల్లీ, పంజాబ్, తదితర 14 రాష్ట్రాలలో సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టీయుసీఐ (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా) మన దృష్టికి వచ్చింది. టీయుసీఐ నాయకత్వంతో గత సంవత్సరం కాలంగా, అనేక దఫాలుగా చర్చించింది. ఉమ్మడి ప్రణాళికను ఆమోదించింది. దేశ వ్యాపిత నిర్మాణానికై ఐఎఫ్‌ఎయును, టీయుసీఐలో విలీనం చేయాలని ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ, ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు తీర్మానించారు. అక్టోబర్ 20, 2024న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే జనరల్ బాడీలో విలీన ప్రకటన చేయాలని నిర్ణయించాము. ఈ బహిరంగ ప్రకటన తర్వాత టీయుసీఐగా తెలంగాణలో కొనసాగుతుంది. దీనిని కార్మికులు, మిత్రులు అర్థం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. దశాబ్దాలుగా ఐఎస్టీయుతో అనుబంధం కొనసాగింది. ఐఎఫ్ఎయును వదులుకోవడం కూడా అంత సులభంగా లేదు. రాష్ట్రంలోని కార్మిక వర్గానికి పేగు బంధం లాంటిది. అయితే అదే పేరుతో 2,3 సంఘాలు కొనసాగుతున్నందున దాన్ని వదులుకొని,



టీయుసీఐగా కొనసాగాలని నిశ్చయించాము. విలీననాంతరం మోడీ తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లపై, సమాన పనికి సమాన వేతనం కోసం, కనీస వేతనాల జీవో సవరణ

కోసం రాబోయే ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాపితంగా ఉద్యమించాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉన్నది. ఈ విషయాలన్నింటినీ చర్చించుకొని, భవిష్యత్ దిశా నిర్దేశంకై, దేశవ్యాపిత ఉద్యమ నిర్మాణంలో భాగస్వామ్యానికై అక్టోబర్ 20, 2024న నిర్వహించే విలీన సభకు హాజరై విజయవంతం చేయాలని, కార్మిక వర్గాన్ని కోరుతున్నాం

లిఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు అడేపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, గూడూరి వైకుంఠం, మార్త రాములు ,ఇ.రాజేశ్వర్, తుళ్ల శంకర్,ఏం సమ్మయ్య, పి సదానందం, కలువల రాయమల్లు, మాటేటి పోషం, బొడ్డు లక్ష్మణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**34 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ..**

**61 మంది లబ్ధిదారులకు 17 లక్షల 72 వేల 500 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..**

**అక్టోబర్ నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం..**

**కులవృత్తుల ప్రోత్సాహానికి ప్రభుత్వం పటిష్ట చర్యలు..**

**పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ద్వారా 620 సైకిళ్ళు పంపిణీ..**

**కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి...**







ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 16 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో పేదల సంక్షేమం ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

బుధవారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని భక్త రామదాసు ధ్యాన మందిరం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి నేలకొండపల్లి మండలం లబ్ధిదారులకు కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.

నేలకొండపల్లి మండలంలో 34 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం క్రింద ఒక్కో జంటకు లక్షా 116 రూపాయల చొప్పున మొత్తం 34 లక్షల 3 వేల 944 రూపాయలను, అదే విధంగా 61 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మొత్తం 17 లక్షల 72 వేల 500 రూపాయల చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,లి తెలంగాణ రాష్ట్రంలో పేదలకు మంచి జరగాలంటే ఇందిరమ్మ రాజ్యంతో సాధ్యమని ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడిచిందని, ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుతో పాటు మాట ఇవ్వకపోయినా ప్రజా సంక్షేమం దృష్ట్యా కొన్ని కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కులవృత్తులైన గీత కార్మికులకు, మత్స్యకారులు, ఇతర కులాల వృత్తులను ప్రోత్సహించేందుకు, కుల వృత్తులు నమ్ముకున్న వారికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని అన్నారు. నిరుపేదలు వైద్యం కోసం ఇబ్బంది పడవద్దని రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంచిందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఆడ బిడ్డల తల్లిదండ్రులు ఇబ్బంది పడకుండా వివాహానికి కళ్యాణలక్ష్మి క్రింద ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పాటించిన ఆర్థిక విధానాల కారణంగా రాష్ట్రం దివాలా తీసిందని, ఇందువల్ల మహిళలకు ఇచ్చిన మాట ఒకటి నెరవేర్చలేదని, త్వరలో ఆ పథకం కూడా ప్రారంభిస్తామని అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2 లక్షల వరకు రుణాలు ఉన్న రైతులకు 18 వేల కోట్ల రుణ మాఫీ చేశామని, 2 లక్షలకు పైగా ఉన్న రైతులకు 13 వేల కోట్ల రుణ మాఫీ తప్పనిసరిగా పూర్తి చేస్తామని అన్నారు. అక్టోబర్ నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం అవుతుందని, అసెంబ్లీ నియోజకవర్గానికి 4 వేల ఇండ్ల చొప్పున మంజూరు చేస్తామని అన్నారు.

పాలేరు నియోజకవర్గంలో 8 నుంచి 12వ తరగతి వరకు చదివే చిన్నారులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో 620 సైకిళ్లను పంపిణీ చేస్తున్నామని, ఇంతకుముందు కూసుమంచి మండలంలో పంపిణీ చేశామని, నేడు నేలకొండపల్లి మండలంలోని చిన్నారులకు సైకిళ్ళు అందిస్తున్నామని అన్నారు.



చిన్నారుల తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదువుకోవాలని మంత్రి సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, కాటమయ్య రక్షక కవచ కిట్లకు సంబంధించి పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి 100 కిట్లు వచ్చాయని, దీనికి సంబంధించి ఎంపిక చేసిన గీత కార్మికులకు ఈ కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఉన్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం తరపున తహసిల్దార్, ఎంపిడిఓ, మండల పంచాయతీ అధికారి ఎప్పుడు అందుబాటులో ఉంటారని, సమస్యలను వారి దృష్టికి తీసుకొని వస్తే, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.

అనంతరం పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ జి. గణేష్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, నేలకొండపల్లి మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాలలారా మేలుకోండి హక్కులను కాపాడుకోండి

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/అక్టోబర్ 16(అక్షరం న్యూస్)**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్లు తొలగించే ప్రయత్నంలో భాగంగా ఎస్సీలను విడగొట్టి పరిపాలించే ప్రయత్నం చేస్తున్నారని గంభీరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పించి మాల మహానాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు.దోసల చంద్రం అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ దళితులు ఐక్యంగా ఉండి హక్కులను కాపాడుకోవాలనే నినాదంతో సమావేశం ఏర్పాటు చేశారు. రాజ్యాధికారం కోసం కొట్లా డాలి తప్ప దళితులు అన్నదమ్ముల విడిపోతే అగ్రవర్ణాలు అధికారంలో రానీయకుండా చేస్తారని తెలిపారు.రిజర్వేషన్ల పెంపు కోసం పోరాడాలి తప్ప పంపకాలు చేసుకొని విడిపోతే నష్టమే తప్ప లాభం లేదని,భవిష్యత్తులో రిజర్వేషన్లనే లేకుండా చేసేందుకు మొదటి ప్రయత్నంలో భాగంగా వర్గీకరణ చేస్తున్నారని కళ్ళు తెరిచి మనసుపెట్టి ఆలోచించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.రిజర్వేషన్ల శాతాన్ని పెంచేందుకు పోట్లాడాల్సిన సమయం అని అన్నారు. న్యాయమైన రిజర్వేషన్ల కోసం మాల లంతా ఏకమై ఐక్యమత్యంతో సత్తా చాటాల్సిన అవసరం ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించాల్సిన సమయం ఆసన్నమైందని క్షేత్రస్థాయి నుండి ప్రజాప్రతినిధులు అందరు కలిసి ఏకమవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక జిల్లా నాయకులు మల్యాల రాజ్వీర్.నాయకులు దోసల శంకర్.తోడేటి సుదర్శన్.దోసల రవి.బరిగెల జీవన్.టేకుమల్ల చిన్న తుమ్మల శ్రీకాంత్.తదితరులు పాల్గొన్నారు



## ముల్కనూర్ లో పోలీసుల కళాజాత



**హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 16(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ముల్కనూరు లోని మధ్య బస్టాండ్ లో నిర్వహించిన పోలీసుల కళాజాత కార్యక్రమానికి ఎస్సై సాయిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై సాయిబాబు నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి మత్తు పదార్థాల బారిన పడవద్దని యువతకు సూచించారు. రోడ్డు ప్రమాదాలు, బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు, డయల్ 100, సిసి టీవీ కెమెరాలు తదితర సామాజిక అంశాలపై పాటల రూపంలో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ పై పోలీసులు ప్రదర్శించిన నాటిక పలువురిని ఆకట్టుకుంది. ఈ నాటికలో సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గూర్చి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కానిస్టేబుల్ శోభన్ బాబు, రవి, పోలీసుల కళాబృందం నాగమణి, విలియమ్స్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్, రాజు, చిరంజీవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 18న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారి మాధవి..**

ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 16 (అక్షరంన్యూస్)

నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్

రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు అక్టోబర్ 18న మోడల్ కెరియర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ టేకులపల్లి) ఖమ్మం వద్ద జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారిణి మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపిక కాబడిన వారికి

11 వేల 500 నుంచి 16 వేల రూపాయల వరకు వేతనం ఉంటుందని, జాబ్ మేళాలో పాల్గొనే యువతీ, యువకులకు 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉండాలని అన్నారు. జాబ్ మేళాలో రిలయన్స్ ట్రెండ్స్ ఖమ్మం, భారతి హ్యుండై (ఖమ్మం, మధిర, కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, పాల్వంచ) పాల్గొంటారని తెలిపారు.

రిలయన్స్ ట్రెండ్స్ ఖమ్మం వారు 18 నుంచి 30 సంవత్సరాల వయసు గల వారు కస్టమర్ సర్వీస్ అసిస్టెంట్, టీం లీడర్, క్యాషియర్ పోస్టులకు 10 మంది పురుషులు, 5 స్త్రీలను భర్తీ చేసుకుంటారని, వీరికి ఇంటర్ లేదా డిగ్రీ అర్హత ఉండాలని, వీరి వేతనం 11,500 నుంచి 15 వేల వరకు ఉంటుందని తెలిపారు.

భారతి హ్యుండై కంపెనీ వారు టెలి కాలర్స్ క్రింద 5 స్త్రీలు, సర్వీస్ అడ్వైజర్స్ క్రింద 5 పురుషులు, ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్ కింద 21 మంది పురుషులను ఎంపిక చేసుకుంటారని, సర్వీస్ అడ్వైజర్లకు మెకానికల్ డిప్లమా ఉండాలని, మిగిలిన పోస్టులకు ఏదైనా డిగ్రీ సరిపోతుందని, అభ్యర్థులకు 22 నుంచి 30 సంవత్సరాల వయసు ఉండాలని, టెలికాలర్లకు వేతనం 9000ం ఇన్సెంటివ్స్, సర్వీస్ అడ్వైజర్లకు వేతనం 11000ంఇన్సెంటివ్స్, ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్లకు వేతనం 16000ంఇన్సెంటివ్స్ ఉంటాయని అన్నారు. అర్హత, ఆసక్తి గల జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో మోడల్ కెరీర్ సెంటర్, ఖమ్మం నందు అక్టోబర్ 18న ఉదయం 10 గంటలకు హాజరు కావాలని, మిగిలిన వివరాలకు 7036902902, 9392922065 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 16 (అక్షరంన్యూస్)**

ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో ఉన్నటువంటి శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఈ దిగువ తెలిపిన ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల చైర్ పర్సన్ శ్రీమతి నిష్టాశర్మ ఒక ప్రకటనలో తెలిపారు.హై స్కూల్ ఫిజిక్స్ అర్హతలు: సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ మరియు బీఈడీ కలిగి ఉండాలిదరఖాస్తులను ఈ దిగువ తెలిపిన మెయిల్ కి పంపగలరు .

kpmhskmm@gmail.comదరఖాస్తులను పంపించుటకు చివరి తేదీ అక్టోబర్ 19.

మరిన్ని వివరములకు ప్రిన్సిపల్ 9440525093 సంప్రదించాలని ఆయన తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఆవుల రాజిరెడ్డి...



**మెదక్, బ్యూరో,నర్సాపూర్,అక్టోబర్, 16( అక్షరం న్యూస్):**

మెదక్ జిల్లా నర్సాపూర్ లో ఆవుల రాజిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో వెల్దుర్తి మండలం హస్థల్ పూర్ గ్రామానికి చెందిన బత్తుల రామమ్మ కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 16 వేల రూపాయల చెక్కును చేతుల మీదగా అందజేసిన పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**వంగర వైద్యాధికారిని డాక్టర్ రుబిన**

**హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 16(అక్షరం న్యూస్):**

విద్యార్థులు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిని డాక్టర్ రుబిన సూచించారు. భీమదేవరపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రుబిన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు భోజనం చేసే సమయంలో తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు హిమోగ్లోబిన్, థైరాయిడ్, బ్లడ్ గ్రూప్, షుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు జ్వరం, జలుబు ఉందని నిర్ధారించి, వారికి కావలసిన మందులను అందజేశారు. ఇందులో డాక్టర్ రెహమాన్, స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఈ.వి.ఎం. ట్యాంపరింగ్ సాధ్యమా.!

## నిజాలు బహిర్గతం కావాలి.
## ప్రతి పక్షాల ఆరోపణల్లో నిజమెంత. ?

**అక్షరం ప్రతినిధి సుల్తానాబాద్.(మహమ్మద్ యూసుఫ్ అలీ.)**



మన రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఓడిపోతే ముందుగా బద్నామ్ చేసేది ఈ.వి.ఏం.లనే ,అదే గెలిస్తే ప్రజాభిమానంగా వర్ణించుకుంటారు. తాజా ఎన్నికల ఫలితల తర్వాత హర్యానాలో కాంగ్రెస్ చేస్తున్నది కూడ అదే. గత ఎన్నికల్లో ఆంధ్ర లో ఓడిపోయిన వైకాపా కూడా ఈ.వి.ఏం లనే టార్గెట్ చేసింది.ఒక్కసారైతే పర్వాలేదనుకోవచ్చు కానీ ప్రతి చోట ఇదే అభియోగం తలెత్తడం, దానికి తోడు కొన్ని పరిస్థితులు ఈ అనుమానాలకు బలం ఇస్తుండడంతో ఈ అభియోగంలో ఎంతో కొంత నిజముందేమో అనే అనుమానం కూడ మొదలవుతుంది. మనం కొంత గతం లోకి వెళితే, ఈ.వి.ఏం ట్యాంపరింగ్ సాధ్యమా అనే ప్రశ్నకు కొందరు సాంకేతిక నిపుణులు ఆ మధ్య లైవ్ లో డెమో ఇచ్చి మరీ చూపించారు. దీనికి తోడు కొన్ని సార్లు ఎన్నికల కొన్ని నిబంధనలను పాటించకపోవడం తో ఈ అనుమానం బల పడుతుంది. ఎన్నికల ఫలితాలు వచ్చాక 20 రోజులకే వీ.వీ. ప్యాట్లను దహనం చేసారని, నిజానికవి 100 రోజులు భద్రంగా ఉండాలని వాదనలు కూడ ఉన్నాయి.పైగా ఒక పార్టీకి ఓటు నొక్కితే మరొక పార్టీకి ఓటు పడుతుందని ఆ మధ్య వార్తలొచ్చాయి. అయితే ఇది సాంకేతిక లోపమా. లేక ప్రణాళిక ప్రకారంగా నడుస్తున్న వ్యవహారమా! ఈ విషయం ఇంత వరకు ప్రభుత్వం కానీ ఎన్నికల కమీషన్ గాని పక్క క్లారిటీ ఇవ్వక పోవడం తో ఈ.వి.ఏం టాంపరింగ్ అవుతున్నాయనే అనుమానాలు రావడం సహజం. ఒక్కో సారి ఈ.వి.ఏం లో తప్పులు జరుగుతున్నాయని నమ్మేలా పరిస్తితులు ఏర్పడుతున్నాయి. హర్యానా లో అన్ని ఎక్జిట్ పోల్ ఫలితాలూ కాంగ్రెస్ ఘనవిజయం తథ్యమని చెప్పాయి. తొలి రౌండులో కాంగ్రెస్ విజయం సాధిస్తోందన్న సంకేతాలు కూడా వచ్చాయి.అంతర్గతంగా బి.జె.పి. కూడ తాము అదికారం కోల్పోతున్నట్లు ధృవీకరించుకున్నారు. కానీ అనూహ్య ఫలితాలు ఒక వైపు ఆశ్చర్యానికి గురి చేస్తే మరో వైపు ఈ.వి.ఏం.పై తీరు పై అనుమానాలకు తావునిస్తుంది. దీంతో కాంగ్రెస్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది.ఏమి నిజమో, ఏది అబద్ధమో,ఇంత వరకు ఎవరు చెప్పలేధు. పైగా కేంద్ర ప్రభుత్వం మాకు సంబంధం లేని విషయం, ఎన్నికల కమీషన్ ఏది చెబితే అదే అని సర్దుబాటు సమాదానం ఇస్తే అనుమానం మరింత బలపడుతుంది. నిజానిజాలు ఎలా ఉన్నా వాస్తవ విషయాలు ప్రజలకు తెలియాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ భాద్యత గా పరిగణించాలి. అనుమానాలు ఉన్న చోట విచారణ చేపట్టాలి. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఈ రోజు ఈ విషయం చిన్నగా కనిపించవచ్చు. కానీ ఇదొక ప్రమాదపు అలారం.మనకు తెలియకుండానే మనం రష్యా,చైనా లాంటి దేశాల మాదిరిగా ఒక పార్టీ/వ్యక్తి పాలన లోకి రావచ్చు. ఎన్నికలు పేరుకే తప్ప అధికారం ఎప్పటికీ ఒకరి వశం అయ్యే ప్రమాదముంది. దానివల్ల ప్రజాస్వామ్య ముసుగులో నియంతృత్వం బయలుదేరొచ్చు. మానవహక్కుల ఉల్లంఘన జరగొచ్చు. ప్రభుత్వానికి జవాబుదారితనం పోయి నిరంకుశత్వం రాజ్యమేలొచ్చు. కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే ఇలాంటి పోకడలు రాజ్యామెళుతున్నాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలనుకునే ప్రతి వ్యక్తి ఉద్యమించాలి, ప్రశ్నించాలి. ఈ.వి.ఏం.ల అసలు పని తీరు పై వాస్తవాలు ప్రజలకు తెలిసేలా పరదర్శకత ను పాటించాలి.మన దేశం ప్రపంచం లోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం.అలాంటి మన దేశం ఈ.వి.ఏం.ల కారణంగా ప్రజాస్వామ్య ధోరణి నశించి నియంతృత్వం వైపు అడుగులు వేసే ఆస్కారం ఉంది. మేధావులు, విద్యావంతులు మేల్కొనాలి.సిస్టమ్ లోకి ఈ వైరస్ ప్రవేశించక ముందే తగు చర్యలు తీసుకోవాలి. అలా కానీ పక్షం లో మనం కూడ ఓ చైనా మాదిరిగానో , లేక ఓ రష్యా మాదిరిగానో నియంతృత్వం లోకి జారుకునే పరిస్తితులు రావోచ్చు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 16/అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి ప్రాథమిక సహకా ర సంఘపరిధిలోని వివిధ గ్రామాల సెంటర్ల లో బుధవారం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు మండల కేంద్రంలోని లక్ష్మా పూర్ గ్రామంలో స్థానిక తాసిల్దార్ అల్లం మ హేందర్ కుమార్ సొసైటీ చైర్మన్ ఏగుల న ర్సింలు తో కలిసి వరిధాన్యంకొనుగోలు కేం ద్రాన్ని ప్రారంభించారు ఈసందర్భంగాఆయ న మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని ఎల్లారె డ్డి గండిమాసనిపేట లింగారెడ్డిపేట అడవి లింగాల్ గ్రామాలలోని సెంటర్లలోకూడా బు ధవారం నుండి ధాన్యం కొనుగోళు ప్రారంభ మైనట్లు తెలిపారు రైతులుప్రభుత్వంఏర్పా టు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్విని యోగం చేసుకోవాలని దళారులబారినపడి మోసపోవద్దని సూచించారు ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 బి గ్రేడ్ ధాన్యానికి 2 300 రూపాయల ధరను నిర్ణయించిందని తెలిపారు ఈ కార్యక్రమంలోడిప్యూటీ తాసి ల్దార్ సురేష్ ఏఈఓ సతీష్ సొసైటీవైస్ చైర్మ న్ ప్రశాంత్ గౌడ్ నాయకులు శ్రవణ్ కుమా ర్ అబ్దుల్ వహీద్ బబ్లు అబ్దుల్ వహాబ్ కు చలకంటి శంకర్ సెంటర్ ఇన్చార్జ ప్రభుదాస్ సొసైటీ డైరెక్టర్లు సిబ్బంది గ్రామస్తులు రైతు లు తదితరులు పాల్గొన్నారు

## కాజీపేట దర్గా లో మొక్కులు చెల్లించుకున్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్





**జ్యోతి నగర్ అక్టోబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
లితెలంగాణ స్టేట్ అజ్ కమిటీ చైర్మన్ ఖుశ్రుఫ్ పాషా ఆధ్వర్యంలో బుధవారం కాజీపేట దర్గా ను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ దర్శించారు.
రామగుండం ఎమ్మెల్యే ఠాకుర్ మక్కాన్ సింగ్ బుధవారం తన మొక్కులు చెల్లించుకున్నారు. అతను నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని వరంగల్ ఉర్స్ దర్గాలో, కాజీపేట దర్గాలో మొక్కుకున్నారు. తాను శాసనసభ్యుడిగా గెలవడంతో మొక్కులు తీర్చుకోవడానికి వరంగల్ వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. వరంగల్ ఉర్సు దర్గా పీఠాధిపతులు నవీద్ బాబా, ఉబేద్ బాబా ను కలిసి ఎమ్మెల్యే ఆశీర్వాదం పొందారు. అనంతరం కాజీపేట దర్గా వెళ్లి మొక్కులు సమర్పించి అక్కడి పీఠాధిపతి ఖుసురుపాష కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

## పోచారం ప్రాజెక్టుకు మహర్దశ

### టూరిజం స్థలాల పరిశీలన





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 16/అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి డివిజన్ నాగిరెడ్డి పేట మండల కేంద్రంలోని పోచారం ప్రాజెక్ట్ టూరిజం అభివృద్ధికి ఎల్లారెడ్డి నియోజక వర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మే రకు బుధవారం ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్ర భాకర్ ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ,ఎల్లారెడ్డి మా ర్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి లతో కలిసి ప్రాజెక్టు పరిసరాలను పరిశీలిం చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దడానికి ఎమ్మెల్యే మద న్మోహన్ చేతుల మీదుగా పనులను ప్రారం భించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లోతాండూర్ సొసైటీ చైర్మన్ అకిడి గంగారె డ్డి,వైస్ చైర్మన్ బాబు రావునాగిరెడ్డి పెట్ మాజీ ఎంపీపీ రాజ్ దాస్ నాగిరెడ్డిపేట్ మం డల గిర్ధావర్ మొహమ్మద్ సంజీవులు తాం డూర్ సర్పంచ్ సంగమేశ్వర్,సొసైటీ డైరెక్టర్ బన్సీ కిషన్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు: కురుమ సాయిబాబా పరామర్శ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 16/అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి మండలంలోని భి క్కనూర్ గ్రామశివారులోబుధవారంసా యంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయ పడి ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఎల్లారెడ్డి కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సా యిబాబా పరామర్శించారు.స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం భిక్కనూరు గ్రామ శి వారులో రోడ్డుపక్కన నడుచుకుంటూ వెళ్తు న్న వ్యక్తిని అతివేగంగా వచ్చిన ఆటో ఢీకొ ట్టింది.ఈ ప్రమాదంలో రోడ్డు పక్కన నడు చుకుంటూ వస్తున్న వ్యక్తితో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న పలువురు మహిళలకు గా యాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఆయన ఆసుపత్రికి వెళ్లి గాయపడిన వారి ని పరామర్శించిమెరుగైన వైద్య సేవలు అం దించాలని డాక్టర్ శ్రవణ్ కుమార్ కు కోరా రు అవసరమైతే క్షతగాత్రులకు చికిత్స ని మిత్తం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృ ష్టికి తీసుకువెళ్లి ఎల్ఓసి ని ఇప్పించేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు తీవ్రంగా గాయ పడిన భిక్కనూరు గ్రామానికి చెందిన చా కలి కిష్టయ్యను మెరుగైన వైద్యం కోసం ప్రై వేటు ఆసుపత్రికి తరలించారు ఆయన వెం ట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉ న్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంతారావు....



భద్రాద్రికొత్తగూడెం, పినపాక, అక్టోబర్16(అక్షరం న్యూస్) : పినపాక పరిధి లోని గోపాలరావుపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగులు చందా కాంతారావు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ప్రభుత్వం రైతులకు వరికి సరి అయిన గిట్టుబాటు కల్పిస్తుందన్నారు. రైతులందరూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని, దళారును ఆశ్రయించి మోసపోవద్దని అన్నారు. సన్న రకం ధాన్యానికి జీవో నెంబర్ 27 ప్రకారం 500 రూపాయల బోనస్ ఇవ్వబడును తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యనికి 2320 రూపాయలు, సాధారణ రకం 2300 ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించింది అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సిబ్బంది గోసుల వెంకటేశ్వర్లు,కటకం గణేష్, దొంకన సాంబశివరావు,కొంపెల్లి మల్లేష్,ఊడుగుల మధు, కొంపెల్లి నాగేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అక్రమ రవాణాను నిర్మూలించాలి

**- నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి**





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 16/ అక్షరం న్యూస్ :**
ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల అక్రమ రవాణాను నిర్మూలించడానికి చొరవ చూపాలని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. బుధవారం ఈ మేరకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు స్థానిక కౌన్సిలర్ ఉషారాణి పాల్గొన్నారు. ప్రజ్వల భారతదేశంలోని హైదరాబాద్ లో ఉన్న ప్రభుత్వేతర వ్యభిచారము, లైంగిక అక్రమ రవాణాను, నిర్మూలించడానికి ప్రత్యేకంగా అంకితం చేయబడుతుందన్నారు. సునీత కృష్ణన్, బ్రదర్ జోష్ వెట్టికాటి 1996 లో ఈ సంస్థను స్థాపించారన్నారు. ఈ సంస్థ ప్రతి కోణంలో అక్రమ రవాణాను ఎదుర్కోవడానికి, వాణిజ్య లైంగిక దోపిడీ బాధితులకు గౌరవాన్ని పునరుద్ధరించడానికి, నివారణ, రెస్క్యూ పునరావాసం, పునః సమీక్ష, న్యాయవాద రంగంలో చురుగ్గా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజ్వల కో ఆర్డినేటర్ సురేష్ కుమార్, సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తా

**- కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి**





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 16/ అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్ లో అభివృద్ధి పనులలో పరిశీలనలో భాగంగా ఆయన అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పనులను రూ.40 లక్షలతో సీసీ రోడ్డు పనులను చేపట్టడం జరుగుతుందని వివరించారు. ప్రజలకు కనీస మౌలిక వసతులను చేరువ చేస్తున్నామని, ఈ మేరకు ప్రత్యేక చొరవ చూపుతున్నామని వివరించారు. డివిజన్ పరిధిలోని జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత లోపాలు లేకుండా పని చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, వీ.రమేష్, చందు, సూర్య నారాయణ, నరేందర్, శ్యామ్, లక్ష్మణ్, సురేష్,చింటూ రెడ్డి, కృష్ణ, పాండు, భాస్కర్, ధనుంజయ్, జాంగీర్, పాండురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన కాదు..ప్రజలను ఏకం చేయాలి

### దేశమంతా ఒక్కటే అన్న భావన రావాలి
### ఉమ్మడి పౌరస్మృతితోనే అది సాధ్యం

న్యూఢిల్లీ,అక్టోబర్16: కులాల కుంపట్లు రగిలించడమే లక్ష్యంగా రాజకీయాలు నడుస్తున్నాయి. బిసి కులగణనే ఇందుకు నిదర్శనం.దేశంలో పౌరులంతా ఒక్కటే అన్న భావన రాకుండా రాజకీయ పార్టీలు చాలా తెలివిగా తమ చాతుర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. ప్రజల్లో కులమతాలు, వర్గ విభేదాలు లేకుండా అంతా భారతీయులమే అన్న భావన లేకుండా చేస్తున్న వారిలో విపక్షాలు ముందు వరసలో నిలుచున్నాయి. అందుకే వారు తమ ఓటు బ్యాంక్ రాజకీయాలను ప్రయోగిస్తున్నారు. ప్రజలు ఎప్పటికీ ఒక్కటి కాకుండా చూసుకోవడం వాటి లక్ష్యంగా కని పిస్తోంది. ఉమ్మడి పౌరస్మృతి విషయంలో రాజకీయపార్టీలు అనుసరిస్తున్న తీరు దేశద్రోహ చర్యగానే భావించాలి. ఎందుకంటే ఏ దేశంలో అయినా ప్రజలందరికీ ఒకేరకమైన హక్కులు ఉంటాయి. ఒకే రకమైన చట్టాలు ఉంటాయి. కానీ ఏం దౌర్భాగ్యమో భారత్‌లో మాత్రమే ఇలా వేర్వేరుగా చట్టాలు ఉంటాయి. ఉండాలని కమ్యూనిస్ట, కాంగ్రెస్ పార్టీలు కోరుకుంటున్నాయి కూడా. చట్టాలు ఒకేరకంగా ఉండడానికి వీలులేదన్న కుత్సిత భావనలో రాజకీయపార్టీల నేతలు ఆలోచిస్తున్నారు. ఈ విషయంలో కమ్యూనిస్టులంత గోడవాటం గాళ్లు ..దేశంలో మరొకరు ఉండరు. చైనా, రష్యా, క్యూబా గురించి మాట్లాడుతున్న ఎర్ర జెండా వాళ్లకు భారత్‌లో మాత్రం ప్రజలందరి రక్తం ఒక్కటే అన్న సోయి ఉండదు.ఎవరి రక్తం వారిదే అన్న వాదన లో ఉంటారు. ఉపన్యాసాలు ఇచ్చే సమయంలో
మాత్రం మనమంతా ఒక్కటే.. మనందరిలోని రక్తమంతా ఒక్కటే అంటారు. కులమతాల అడ్డుగోడలు తొలగాలనేది వారే.. కులమాతాలకు అనుగుణంగా చట్టాలు ఉండాల్సింది అని పట్టుబడేది వారే.ఇలా అయితే దేశం మరో వందేళ్లయినా అభివృద్ధి చెందదని గుర్తించాలి. కమ్యూనిస్టులు.. వారిని అనుసరిస్తున్న వారు తమ ఆలోచనా ధోరణి బూజుపట్టిందన విషయం తెలుసు కోవడం లేదు. ఉమ్మడి పౌరస్మృతి విషయంలో వారు ఆడుతున్ననాటకాలు దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి తప్ప మరోటి కాదు. మతపరమైన ఆచారాలు, సంప్రదాయాలకు అతీతంగా దేశంలోని పౌరులందరికీ ఒకే చట్టం వర్తించాలన్నది బిల్లు లక్ష్యం. నిజానికి మతాచారాలు ఎవరికి వారు నిర్వహించుకోవచ్చు. మర్డర్లు, రేపులు, దొంగతనాలు, పెళ్లిల్లు చేసుకునే సమయంలో చట్టం అందిరికీ ఒకేలా ఉండాలి. అంటే.. పెండ్లిళ్లు, విడాకులు, వారసత్వం, దత్తత, జీవన భృతి అంటే..భరణం, మనోవర్తి, ఇతరత్రా మొదలైన అన్ని అంశాల్లో కుల, మత, వర్గాలకు అతీతంగా పౌరులందరికీ ఒకే చట్టం ఉండాలన్న విశాల దృక్పథాన్ని విపక్షాలు అడ్డుకుంటున్నాయని గుర్తించాలి. నిజానికి దేశంలో ఇప్పటి వరకు మతపరమైన చట్టాలే ఉన్నాయి. హిందూ వివాహ, వారసత్వ చట్టాలు, షరియా లాంటి ముస్లిం పర్సనల్ చట్టాలు అమలవుతున్నాయి. వీటివల్ల ఎన్ని గందరగోళాలు వస్తున్నాయో చూస్తూనే ఉన్నాం. అందరిదీ ఒకే రక్తం అంటున్న వారు అందరికీ ఒకే రకమైన న్యాయం,చట్టం ఉండాలన్న సోయిని మరచి వ్యవహరిస్తున్నారు. మన దేశం ఒక లౌకిక రాజ్యంగా ఉండాలని, సర్వమత సమానత్వాన్ని పాటించాలని, అన్ని భాషలను గుర్తించి గౌరవించాలని రాజ్యాంగంలో అనేక అంశాలను చేర్చారు. కానీ ఇన్నేళ్లయినా కుల మతాల కారణంగా ప్రజలందరూ భయం భయంగా బతికే వాతావరణం దేశంలో చూస్తున్నాం.

## మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ నాయకులు




**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 16 అక్షరం న్యూస్**
ఢిల్లీలో బుధవారం రోజున జరిగిన యువజన కాంగ్రెస్ చలో ఢిల్లీ మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు పెద్దపల్లి యువజన కాంగ్రెస్ నాయకులు బండారి సునీల్ గౌడ్ గంగుల సంతోష్ కోలా అనిల్ యాదవ్ ఆడప సతీష్ కొమ్ము అభిలాష్ కుమార్ యాదవ్ భరత్ నాయకులు పాల్గొన్నారు

## ఏడుగురి ప్రాణం తీసిన గుంత...!





**మెదక్ బ్యూరో, శివ్వంపేట, అక్టోబర్ 16(అక్షరం న్యూస్):** శివ్వంపేట మండలంలోని రత్నాపూర్ గ్రామ శివారులో కారు గుంతలో పడి అదుపుతప్పి కల్వలో పడి ఏడుగురి ప్రాణాలు గాలిలో కలిశాయి. స్థానికులు తెలిపిన ప్రకారం రత్నాపూర్, తాళ్లపల్లి, పాంబండ, గిరిజన తాండాలకు చెందిన వారు కారులో ప్రయానిస్తున్నారు. అతివేగంగా వచ్చిన కారు గుంతలో పడి గాల్లోకి ఎగిరి చెట్టుకు డీ కొట్టీ పక్కనే ఉన్న కల్వలోకి దూసుకెళ్ళింది. ఈ ప్రతి. ప్రమాదంలో ఏడుగురు చనిపోగా అందులో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. గుంతల రోడ్డు కారణంగానే ఈ ఘోర రోడ్డు ప్రమాద్ధం జరిగిందని తెలుస్తుంది.

# వామ్మో కుక్కలు..

### దొరికామంటే అంతే సంగతి..

### గ్రామాల్లో స్వైర విహారం.. పలువురుపై దాడి

### కుక్కల బెడద నివారించాలని గ్రామస్తుల విజ్ఞప్తి





**హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 16(అక్షరం న్యూస్):**
శునకాల దాడులతో జనం బెంబేలెత్తిపోతున్నారు. మండలంలోని గ్రామాల్లో కుక్కలు స్వైర విహారం చేస్తూ రెచ్చిపోతున్నాయి. చిన్న, పెద్ద తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ దాడులు చేస్తున్నాయి. ఒంటరిగా కనిపిస్తే చాలు కరిచేస్తున్నాయి. పిల్లలైతే మరీ వెంటాడుతున్నాయి. రోజుకో చోట కుక్కల దాడిలో గాయపడిన వారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరుతున్నారు. మండలంలోని ముల్కనూరులో బుధవారం పలువురుపై కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. గ్రామానికి చెందిన దొండ మహేందర్, గుడికందుల రమేష్, మాదుగుల పోచమ్మ, గొర్రె లక్ష్మి, వి.లక్ష్మి,ఈ. ఓదెమ్మ లు కుక్కల దాడిలో గాయపడి ముల్కనూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించి,108 లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ముల్కనూర్ లోని మార్కెట్ వద్ద కుక్కలు రాత్రి వేళల్లో వాహనదారులకు అడ్డుగా వచ్చి దాడి చేస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కుక్కల బెడదను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అయితే పలు నిబంధనలతో చర్యలు తీసుకోలేని పరిస్థితి కనిపిస్తుంది. దీనిపై పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్ ను వివరణ కోరగా డాగ్ క్యాచర్స్ కు సమాచారం అందించామని తెలిపారు.

# విడాకులు తీసుకున్న భార్యను వేధిస్తున్న భర్త

### ఎఫ్ఐఆర్ నమోదు చేసిన మాదాపూర్ పోలీసులు



**శేరిలింగంపల్లి అక్టోబర్ 16 అక్షరం ప్రతినిధి**
మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కుటుంబ కలహాలతో వేపలపల్లి గ్రామం, హుజూరాబాద్ మండలం, సూర్యాపేట జిల్లా కు చెందిన సరిరెడ్డి శ్వేత భర్త / బేతం తిరుమల్ రెడ్డి (అలియాస్ మాజీ భర్త) ఇరువురు అంగీకారం ప్రకారం కోర్టు నుండి విడాకులు తీసుకున్నారు. విడాకులు తీసుకున్నాక చట్టపరంగా ఉన్న నేపథ్యంలో మాజీ వార్త అలియాస్ బేతం తిరుమల్ రెడ్డి అసభ్యకరమైన ఫోటోలు న్యూడ్ వీడియోలు చేసి సోషల్ మీడియాలో పెట్టి వైరల్ చేస్తున్నాడు. అందుకు ఆమె విసుగు చెంది తన మాజీ భర్త బేతం తిరుమల్ రెడ్డి పై కేసు పెట్టింది. ఈ మేరకు మాదాపూర్ పోలీసులు ఎఫ్ఐఆర్ బుక్ చేశారు కేసు నమోదు చేసుకొని సెక్షన్ 66 (ఈ), 67 (ఏ) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మాదాపూర్ పోలీసులు.

# కనీస మద్దతు ధరపై

# పత్తి కొనుగోలు సిద్ధంగా ఉండాలి



### అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

### రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ జిన్నింగ్ మిల్లులకు పత్తి తీసుకుని రావాలి

### పత్తి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన

### పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్-16 అక్షరం న్యూస్**
ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో వచ్చే పత్తి పంటను కనీసం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో పత్తి కొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్లి మాట్లాడుతూ, మార్కెట్ లో నాణ్యమైన పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువగా రేట్ పలికితే వెంటనే సిసిఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. పత్తి 8 శాతం తేమ ఉన్నట్టయితే కనీస మద్దతు ధర రూ.7521/- ఉన్నదని. పత్తి రైతులు తమ పత్తిని తక్కువ ధరకు దళారులకు కానీ, మధ్యవర్తులకు కానీ, ఇతరులకు కానీ అమ్ముకోకుండా పత్తి ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు సీసీఐ వారిచే ఏర్పాటు చేయబడిన జిల్లాలోని నాలుగు కొనుగోలు కేంద్రాలలో మాత్రమే అమ్ముకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో పెద్దపెల్లి మార్కెట్ యార్డ్ పరిధిలో రెండు జిన్నింగ్ మిల్లులు, సుల్తానాబాద్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు, కమాన్ పూర్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు మొత్తం నాలుగు జిమ్మింగ్ మిల్లులలో అక్టోబర్ 16 నుండే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని అన్నారు .పత్తి రైతులు తమ పత్తిని తీసుకొని వచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకొవాలని , నాణ్యమైన పత్తి పంటను వెంటనే కనీస మద్దతు ధర పై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పత్తి పంట కొనుగోలు నిమిత్తం జిన్నింగ్ మిల్లులో నీరు , టాయిలెట్ అవసరమైన పరికరాలు మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు పత్తి పంట తీసుకొని వచ్చే రైతులు తమ బ్యాంకు ఖాతాలు ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, దీనిపై రైతులలో అవసరమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువకు పత్తి పంట అమ్మవద్దని, మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దని, ప్రైవేట్ వ్యాపారుల వద్ద మద్దతు ధర లభించని పక్షంలో నేరుగా జన్మింగ్ మిల్లులకు వచ్చి పత్తి పంట అమ్ముకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పత్తి పంటను క్రాప్ బుకింగ్ ప్రకారం సమీపంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు మ్యాప్ చేయాలని అన్నారు. ఒకే రోజు అధిక సంఖ్యలో రైతులు పత్తి తీసుకుని రాకుండా జాగ్రత్త వహించాలని రైతులకు జిన్నింగ్ మిల్లుల సామర్థ్యం ప్రకారం టోకెన్లు జారీ చేయాలని అన్నారు. పత్తి తరలింపు కోసం అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారుపత్తి పంట తేమ శాతం పై కర పత్రాలను విస్తృతంగా ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అగ్ని ప్రమాద నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఆది రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు, జిల్లా తూనికల కొలతల అధికారి విశ్వేశ్వర్ , మార్కెట్ కార్యదర్శులు, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు ఓనర్లు, అడ్తి దారులు, ఖరీదు దారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## 8 నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

### రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం లో 3 పోలింగ్ కేంద్రాల లోకేషన్ మార్పు

### రామగుండంలో 3, మంథని లో 3 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పు

### లినూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-16 అక్షరం న్యూస్:**



పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ తర్వాత జిల్లాలో 8 నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్లి మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో పెద్దపల్లి, రామగుండం ,మంథని 3 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని అన్నారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 1, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3, మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 4 నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కై ప్రతిపాదనలు చేసి అట్టి వివరాలను రాజకీయ పార్టీలకు తెలియజేసామని అన్నారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3 పోలింగ్ కేంద్రాల లోకేషన్ మార్పు ప్రతిపాదనలు పంపామని అదనపు కలెక్టర్ తెలిపారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3 పోలింగ్ కేంద్రాలు, మంథని నియోజకవర్గం పరిధిలో 3 పోలి కేంద్రాల పేర్ల మార్పు ప్రతిపాదన సైతం పంపడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టి సారించాలని, అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 28 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 24 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో భాజాపా పార్టీ ప్రతినిధి పి.సంపత్ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి శశి భూషణ్, సిపిఎం పార్టీ ప్రతినిధి సి. రవీందర్, భారాసా పార్టీ ప్రతినిధి యూ. రాజ్ కుమార్, తెదెపా పార్టీ ప్రతినిధి ఏ.మల్లారెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్‌లో తెలంగాణ విజన్ సెంటర్ ప్రారంభం

### ప్రతి ఒక్కరు ఆరోగ్యమైన కంటిచూపునూ కలిగి ఉండాలి. -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె .వి. స్వరాజ్య లక్ష్మి.

**నాగర్ కర్నూల్ అక్టోబర్16(అక్షరం న్యూస్ )**



జిల్లాలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన కంటి చూపును కలిగి ఉండాలని, దృష్టి ,లోపాలు నివారణ కొరకు పౌష్టికాఆహారంతో పాటు,తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వి.స్వరాజ్యలక్ష్మీ అన్నారు.బుధవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలో102 గదిలో తెలంగాణ విజన్ సెంటర్ ను ఆమె ప్రారంభించారు.శరీర అవయాలలో అన్నింటికంటే కంటి దృష్టి ప్రధానమని,ప్రతి ఒక్కరు కంటి చూపు పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన తెలంగాణ విజన్ సెంటర్ ప్రతి బుధ,శుక్రవారలు కంటి సిబ్బంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని ఈ ప్రాంత ప్రజలు తప్పనిసరిగా ఉచిత కంటి ఆరోగ్య పరీక్ష సేవలను వినియోగించుకోవాలని సూచించారు.దృష్టి కలిగి ఉండుటకు ప్రతిరోజు భుజించే ఆహారంలో విటమిన్ ఏ సంబంధిత ఆహారాన్ని తీసుకోవాలని ఆమె అన్నారు.జిల్లా ఆంధత్వ నియంత్రణ సంస్థ ద్వారా నిర్వహించిన ప్రత్యేక కంటి శిబిరంలో రోగులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించిన ఆప్తాలమిక్ అధికారి కోట్ర బాలాజీ పూర్తి దృష్టిలోపం,కంటిలో క్యాటరాక్ట్ పొరగలిగిన 12 మందిని మహబూబ్ నగర్ లయన్ రామిరెడ్డి కంటి ఆసుపత్రికి ప్రత్యేక అంబులెన్స్ లో రోగులను పంపించారు.వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వెంకట్ దాస్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఏ. శ్రీనివాసులు, ఆప్తాలమిక్ అధికారులు కొట్ర బాలాజీ, వెంకటేష్,వెంకటస్వామి, ఆరోగ్య సిబ్బంది ఆర్.శ్రీనివాస్, నరసింహ, సురేష్,సుకుమార్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు రాధాకృష్ణ,తెప్ప శ్రీనివాస్,చంద్రశేఖర్ రెడ్డి,రాజవర్ధన్ రెడ్డి,కళ్యాణ్,ప్రకాష్,కుమార్, రమేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వాటర్స్ కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 16 అక్షరం న్యూస్:**
రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3 %డ% అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు బుధవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 185 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 69 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 27 మంది ఉద్యోగులు హాజరై, 25 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే అలాట్మెంట్ లెటర్స్ ఇస్తామని ఎస్వోటుజియం జి.రఘుపతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి, క్వార్టర్ల విభాగం సిబ్బంది రమ్య, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి -అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), అక్టోబరు 16:**



అరుగాలం కష్టపడి అన్న దాతలు పండించిన వరి ధాన్యంకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఐకెపి ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో మహిళ సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం మం డలంలో 22 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని. రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి ప్రయోజనం పొందాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వెంటవెంటనే వోపిఎంఎస్ లో నమోదు చేసి రెండు రోజులలో డబ్బులు రైతుల ఖాతాలలో జమ అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని నిర్వహక కమిటీ సభ్యులకు సూచించారు. ఏ-గ్రేడ్ వరి ధాన్యం క్వింటాళు కు రూ2320, కామన్ గ్రేడ్ క్వింటాళుకు రూ.2320గా ప్రభుత్వం ధర నిర్ణయించిందని, సన్న వడ్లకు క్వింటాళుకు అదనంగా రూ.500 బోనస్ ప్రకటించిందని తెలిపారు. కార్యక్రమం లో డిఆర్డీవో వసంత, సివిల్ సప్లయ్ డిఎం హతిరాం, డిసిఎస్ వో సరస్వతి, డిపిఎం రాజేంద్రప్రసాద్, తహసీల్దార్ మోహ్సిన్ ముజ్జబ, ఎంపిడివో శ్రీనివాసులు, ఏవో కాకి శ్రీనివాస్ రెడ్డి, ఎపిఎం సారయ్య, ఎవో శ్రీనివాస రెడ్డి, కవిత, సీసీలు రీనావతి, సంపత్, భాగ్య, ఉమ, నిర్వాహక కమిటీ సభ్యులు రాధిక, పూల, హైమవతి, భాగ్య, రమ. వెంకటస్వామి, రాజమౌళి, యాదలక్ష్మి, ఎఇవో వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటును సాధించిన అమిరుద్దీన్‌ను ఘనంగా సన్మానం...



**మెదక్, బ్యూరో, నర్సాపూర్, అక్టోబర్, 16( అక్షరం న్యూస్):**

మెదక్ జిల్లా నర్సాపూర్ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదివిన నర్సాపూర్ చెందిన విద్యార్థి అమీరుద్దీన్ తండ్రి అజాజుద్దీన్ కుమారుడు వికారాబాద్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటును సాధించి రాష్ట్ర స్థాయిలో 3385 ర్యాంకును సాధించడం పాటు నర్సాపూర్ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ కు మంచి గుర్తింపు తెచ్చారని సందర్భంలో శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించిన జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జె మ్లా నాయక్ ప్రాంతీయ సాయి సమన్వయ అధికారి సుధారాణి ప్రిన్సిపల్ షేక్ నసీమా ఈ కార్యక్రమంలో పాల్గొన్న హఫేజ్ కుతుబుద్దీన్ జమతుల్లా పులేమ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ మౌలానా అజిముద్దీన్ మౌలానా ముస్కార్ నయీమ్ బేక్ అజాజుద్దీన్ అభినందించారు టీజీ ఎంఆర్ఎస్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సేకరణ పరిహారంలో ఇబ్బందులు ఉంటే దరఖాస్తు సమర్పించాలి

### అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-16 అక్షరం న్యూస్**

సింగరేణికి సంబంధించి బుధవారం పేట గ్రామంలో చేస్తున్న భూ సేకరణ ప్రక్రియలో ఇబ్బందులు ఏవైనా ఉంటే దరఖాస్తు సమర్పించాలని అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు బుధవారం అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో రామగిరి మండలం బుధవారం పేట గ్రామంలో సింగరేణి భూసేకరణ ప్రక్రియపై సంబంధిత రైతులతో సమీక్షించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి సింగరేణి ఆర్జి 3 కి సంబంధించి రామగిరి మండలం బుధవారం పేట గ్రామంలో 88 ఎకరాల 20 గుంటల భూమి భూసేకరణ చేస్తున్నామని అన్నారు. భూ సేకరణ అవార్డు ఎంక్వైరీ, పి.ఎన్.డి.పి సమయంలో ఎవరైనా రైతులు మిస్సైనా, లేదా రైతుల పొలాల్లోనే చెట్ల నిర్మాణాలు మిస్సైనా, వాటికి పరిహారం రాని పక్షంలో దరఖాస్తు సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఎస్.డి.సి ప్రత్యేక డిప్యూటీ తహసిల్దార్ తిరుపతి, సింగరేణి అధికారులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో రైస్ డెలివరీ ప్రక్రియ పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-16 అక్షరం న్యూస్**

ప్రభుత్వం విధించిన గడువు లోగా సకాలంలో ఖరీఫ్ 2023-24 , రబీ 2023-24 సీజన్ లకు సంబంధించి పెండింగ రైస్ డెలివరీని తప్పని సరిగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మిల్లర్లను ఆదేశించారు.బుధవారం అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో పెండింగ్ లో ఉన్న రైస్ డెలివరీపై సమీక్షించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి ఖరీఫ్ సీజన్ 2023-24, రబీ సీజన్ 2023-24 కు సంబంధించి బాకీ ఉన్న రైస్ డెలివరీ నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న రా రైస్ మిల్లులు వారికి కేటాయించిన ధాన్యాన్ని ప్రాసెస్ చేసి ప్రతి రోజు వాటి సామర్థ్యం మేరకు అత్యధిక ఏసికే లు డెలివరీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రైస్ డెలివరీ ఆలస్యం చేస్తున్న రైస్ మిల్లులను అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని, రైస్ మిల్లులు పూర్తి స్థాయిలో నడుస్తూ నిర్దేశించిన గడువు లోగా రైస్ డెలివరీ పూర్తి చేయాలని పేర్కొన్నారు.రైస్ డెలివరీ గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి రైస్ అప్పగించకపోతే మిల్లర్ల పై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ పనిలోనాణ్యత ఉండాలి..

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి 60వ డివిజన్, రామన్నపేట ఎస్సీ కాలనీలో సి.సి. కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన..**

**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 16 (అక్షరంన్యూస్)**

ఖమ్మం :అభివృద్ధి పనుల అన్నింటిలో నాణ్యత ఉండాలని, పనులన్నీ అగ్రిమెంట్ సమయంలోగా పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేట ఎస్సీ కాలనీలో బుధవారం ఎస్.డి.ఆర్.ఎఫ్. నిధులు రూ. 25 లక్షలతో చేపట్టిన సి.సి. కాలువ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రోడ్డుకు ఇరువైపులా వేస్తున్న రెండు లైన్ల కాలువ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మనం చేపట్టే పనులు నాణ్యతతో ఉండాలని, భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఉండవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లకు నిరుపేదలను ఎంపిక చేయాలి..

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
గ్రామాలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందించాలి..ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు..
ప్రతి రైతుకు 2 లక్షల రుణ మాఫీ తప్పనిసరిగా పూర్తి చేస్తాం..జనవరి నుంచి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా.
ఖమ్మం రూరల్ మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 16 (అక్షరంన్యూస్**

కూసుమంచి : ప్రజా ప్రభుత్వంలో మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల అర్హులకు నిరుపేదలను మాత్రమే ఎంపిక చేయాలని, ఒక అనర్హుడిని ఎంపిక చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచిలోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి బుధవారం ఖమ్మం రూరల్ మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలలో ఉన్న సమస్యలను ఆయా గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకొని రాగా, మంత్రి అధికారులతో వెంటనే పనులు పూర్తి అయ్యేలా సూచనలు ఇస్తూ, సంబంధిత పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు పూర్తవుతున్న నేపథ్యంలో నెలాఖరు నాటికి గ్రామాల వారీగా మంజూరు చేయాల్సిన ఇండ్ల జాబితా వస్తుందని, మొదటి దశలో నిరుపేదలను పార్టీలకతీతంగా ఎంపిక చేయాలని సూచించారు. అనర్హులకు ఎవరికైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిస్తే ఆ ఇంటిని రద్దు చేయడంతో పాటు, సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తామని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు పూర్తయిందని, నాలుగు, ఐదు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇచ్చేందుకు మార్గదర్శకాలు విడుదల చేస్తామని, ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా రేషన్, పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ, మొదలగు అన్ని సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందవచ్చని అన్నారు. జనవరి ఒకటి నుంచి రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తుందని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీ పెండింగ్ ఉన్న 13 వేల కోట్లు విడుదల చేయడం జరుగుతుందని, ఏ రైతుకు కూడా రుణమాఫీ ఎగ్గొట్టాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీకి సంబంధించి షెడ్యూల్ విడుదల చేస్తామని, ఆ షెడ్యూల్ ప్రకారం 2 లక్షల పైగా రుణాలు ఉన్న వారు పై నున్న రుణాలు చెల్లిస్తే 2 లక్షల వరకు ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తామని అన్నారు. బయటి ప్రాంతాల నుంచి సన్న వడ్లు మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా చూసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి వారం మండలంలోని గ్రామాలను ఎంపిడిఓ, తహసిల్దార్ లు తప్పనిసరిగా పరిశీలించాలని, ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. ఖమ్మం రూరల్ మండలంలో ప్రజలకు అవసరాల మేరకు అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు స్థలం గుర్తించాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్న చోట నీరు సరఫరా చేయాలని, లేని పక్షంలో స్థానికంగా ఉన్న వనరులను సమకూర్చుకొని యుద్ధ ప్రాతిపదికన నీరు సరఫరా చేసే విధంగా పనులు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని, తర్వాత డ్రైయిన్ల నిర్మాణం మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాల పర్యటన సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వం నుంచి దశల వారీగా మంజూరు జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. దూరదృష్టితో అన్ని వర్గాల వారికి ఉపయోగపడే విధంగా స్మశాన వాటికలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామాలలో మంజూరు చేసిన పనులు త్వరగా గ్రౌండ్ చేయాలని, గ్రామ అవసరాలను పరిశీలించి మరోసారి చేయడం జరుగుతుందని, అభివృద్ధి పనులు పూర్తయితే వాటికి బిల్లును సైతం త్వరగా అందేలా చూస్తానని మంత్రి తెలిపారు. ముత్తగూడెం విద్యార్థుల సౌకర్యార్థం ఆర్.టి.సి. బస్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పల్లెగూడెం నుండి ఎం.వి. పాలెం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పడిపోయిన విద్యుత్ పోల్ లను వెంటనే తొలగించాలని, వేలాడుతున్న విద్యుత్ వైర్ లను సరి చేయాలనీ ఆదేశించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ సురేష్, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అసత్య ప్రచారాలకు ఓటుతో బుద్దిచెప్పిన ప్రజలు

**హర్యాణా జమ్ము ఎన్నికల్లో కాంగ్రెసుకు పరాభవం -మోదీ చతురతకు తిరుగులేదని నిరూపించిన ఎన్నికలు**

**ప్రతీబూతులో 2వందల సభ్యత్వాలు చేయాల్సిందే -బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్**




**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 16 అక్షరం న్యూస్**

అంతర్జాతీయంగా దేశంపై విషం చిమ్ముతున్న కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి హర్యాణా జమ్ముకాశ్మీర్ ప్రజలు ఓటుతో తగిన గుణపాఠం చెప్పారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ అన్నారు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుదవారం జిల్లా కార్యాలయంలో ఇంచార్జీలతో సమీక్షా సమావేశం చేపట్టారు ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ చతురతకు తిరుగులేదని రెండు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలు మరోసారి నిరూపించాయని ఆనందం వ్యక్తం చేశారు దేశభద్రతను సైతం ఉగ్రవాదులకు ఫణంగా పెట్టడానికి కూడా కాంగ్రెస్ పార్టీ వెనకాడబోదని అలాంటి పార్టీని ప్రజలు తరిమికొడుతున్నారని అభిప్రాయపడ్డారు లిఆలయాలపై దాడులు అమానవీయం కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉన్న తెలంగాణా రాష్ట్రంలో నిత్యం ఏదో ఒకచోట హిందూ దేవాలయలపై దాడులు పరిపాటి అయ్యాయని దుగ్యాల మండిపడ్డారు దేవీదేవతల విగ్రహాలను ధ్వంసం చేసే వారిపై చర్యలు తీసుకోవడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘోరంగా విఫలం అయ్యారని ఆగ్రహించారు ఇప్పటికైనా ఇలాంటి అఘాయిత్యాలపై చర్యలు తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. ప్రతీబూతులో 2వందల సభ్యత్వాలు..అతిత్వరలో స్థానిక సంస్థల ఎలక్షన్లకు నగారా మోగే అవకాశముందన్న ప్రదీప్, అందుకు తగ్గట్టు ప్రతీబూతులో కమిటీ బలోపేతంపై దృష్టి సారించాలని కార్యకర్తలకు సూచించారు 2వందలకు తగ్గకుండా సభ్యత్వాలు చేయించాలని దిశానిర్దేశనం చేశారు జిల్లాలోని నాలుగు నగరపాలికలను గెలుచుకునేలా ప్రణాళికలు చేయాలని స్పష్టం చేశారు ఈ సమావేశంలో బీజేపీ అసెంబ్లీ సభ్యత్వ ప్రముఖ్ పొల్సాని సంపత్ రావు మరియు నాయకులు సభ్యత్వ నమోదు ఇంచార్జీలు వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు

# యస్.బి.ఐ.టి. లో ఘనంగా

## ఎం.బి.ఏ., ఎం.సి.ఏ. ఓరియంటేషన్ ప్రోగ్రాం..



**ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 16 (అక్షరంన్యూస్)**
ఖమ్మం స్థానిక యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో మంగళవారం ఎం.బి.ఏ., ఎం.సి.ఏ ఓరియంటేషన్ ప్రోగ్రాం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధమైన మరియు నైపుణ్యాభివృద్ధి గల విద్యతోనే సరియైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అందుకు తగ్గట్టు తమ కళాశాలలో బోధనా పద్ధతులు, శిక్షణా కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కావున విద్యార్థులందరూ ఈ అవకాశాలను వినియోగించుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా కృష్ణ గారు ఆకాంక్షించారు.ఎం.బి.ఏ. విద్య ద్వారా విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎదగాలని తద్వారా దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని ఉద్బోధించారు. ఈ సంవత్సరం పునం ప్రారంభించిన ఎం.సి.ఏ కోర్సులో అధిక సంఖ్యలో విద్యార్థులు చేరటం సంతోషదాయకమని, వారికి సాఫ్ట్వేర్ రంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని, కోర్సు పూర్తయ్యేలోగా క్యాంపస్ ప్లేస్మెంట్స్ అందించి వారి బంగారు భవిష్యత్తుకు తోడ్పడుతున్నామన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఎం.బి.ఏ., ఎం.సి.ఏ. కోర్సులను సంబంధించిన సీనియర్ అధ్యాపకులు ఉన్నారని ఉత్తమ ల్యాబ్ ఫెసిలిటీస్ అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకుని విద్యార్థులు తమ ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి, అకడమిక్ డైరెక్టర్స్ జి. ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, డా" యన్. శ్రీనివాసరావు, డా" జె. రవీంద్రబాబు, హెచ్ ఒ డి లు డా" పి. రామకృష్ణ, డా" కె. అమిత్ బింధాజ్, ఎస్. నాగమణి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికుల మధ్య ఐక్యత కోసమే బడా ఖానా కార్యక్రమం



**జ్యోతి నగర్ అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ చొరవతో ప్రతి గని పై బడా ఖానా 1ఇన్. క్లైన్ లో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ మహంకాళి స్వామి పేర్కొన్నారులి. ఈ మేరకు రామగుండం సింగరేణి సంస్థ సి.హెచ్.పి పై జరిగిన బడా ఖానా కార్యక్రమం అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ సుమారు 400 కోట్ల నిధులు తెప్పించారని అన్నారు. గత ప్రభుత్వం సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేటకు నిధులను ఇచ్చేవారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఈ ప్రాంత అభివృద్ధిని మరిచారని అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే చొరవతో సింగరేణి కార్మికుల నివాసాలకు మంచినీరు అందించడంతోపాటు 20 కోట్లతో ఫిల్టర్ బెడ్ నిర్మిస్తున్నామన్నారు. అదేవిధంగా సింగరేణి సంస్థ సీఎండీ బలరాం తో మాట్లాడి కార్మికుల నివాసాల మధ్య రోడ్లను వేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. రామగుండానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. సింగరేణిని కాపాడుకుంటే భవిష్యత్తులో ఇక్కడున్న యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. ఇదే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు వాళ్ళ బాబును ఒప్పించి సింగరేణి కార్మికులకు లాభాలలో వాటా ఇప్పించారన్నారు. అదేవిధంగా మిగులు లాభాల తో ఈ ప్రాంతంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందన్నారు. ప్రధానంగా ఇక్కడున్న పరిశ్రమల్లో స్థానికులకే ఉపాధి కల్పించే విధంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. ఇదే క్రమంలో ఇటీవల పీసీ పటేల్ కంపెనీలో స్థానికేతరులను పంపించివేసి స్థానికులకు అవకాశం కల్పించామన్నారు. అదేవిధంగా ఎరువుల కర్మాగారం, ఎన్టీపీసీ వంటి పరిశ్రమలలో కూడా స్థానికులకు ఉపాధి కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కార్మికులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ రమేష్ , ఏజెంట్ రమేష్, ఫిట్ సెక్రటరీ ఐ ఎన్ టి యు సి రాజేశం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు

# గురుకులాల విషయంలో డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు..



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 16 (అక్షరంన్యూస్)**
హైదరాబాద్:గురుకుల పాఠశాలల విషయంలో డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇకపై గురుకుల కార్యదర్శి రోజూ ఒక పాఠశాలను పరిశీలించాలని ఆదేశించారు. గురుకుల పాఠశాలలో నాణ్యతతో కూడిన విద్యాబోధన, సౌకర్యాల కల్పన వంటి అంశాలపై ఆ శాఖ కార్యదర్శులతో భట్టి విక్రమార్క సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలల భవనాల అద్దె చెల్లింపునకు నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. అద్దె భవనాల యజమానులతో మాట్లాడి అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గురుకుల కార్యదర్శి క్షేత్ర స్థాయి పరిశీలన వివరాలతో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

# విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలి

## జిల్లా విద్యాధికారి కె.రాము



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 16:**
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించి అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము అన్నారు.మడల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు మండల విద్యా వనరుల కేంద్రాన్ని డిఇవో కె.రాము బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో తరగతుల వారీగా విద్యార్థుల ప్రతభపాటవాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద చూపించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే మండల విద్యా వనరుల కేంద్రాన్ని సందర్శించి ఉద్యోగులకు సంబందించి రోజువారీ వివరాలను ఉన్నతాధికారులకు పంపించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఇవో రఘునందన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్, బాల్నే నాగభూషణం, ఎంఐఎస్ సమ్మయ్య. సీఆర్పీలు శ్రీనివాస్, రమేష్. మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కమీషనరేట్‌లో ఫ్లాగ్ డే వారోత్సవాలు ఘనంగా నిర్వహణ

**అక్టోబర్ 21 నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు ప్రారంభం: సీపీ రామగుండంలి పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో ఆన్లైన్ లో వ్యాసరచన పోటీల నిర్వహణ.**



**జ్యోతి నగర్ అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం లి"పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ (తేది: 21-10-2024 నుండి 31-10-2024) వరకులి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐ.పి.ఎస్., (ఐజీ) తెలియజేశారు.ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు, పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక వినియోగం, ప్రజల రక్షణ లో పోలీసుల సేవలు, పోలీసులు చేసిన ప్రతిభ, త్యాగాలు మొదలగునవి విషయాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది. ఆన్లైన్‌లో https://forms.gle/iNv6Y5mSJjW8W1Uj7 ఈ వెబ్ సైట్ ద్వారా వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుంది. వ్యాసరచన పోటీలు మూడు భాషల్లో అనగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో అభ్యర్థులు పాల్గొనవచ్చును. వ్యాసరచన పోటీలు కేటగిరీల వారిగా లికేటగిరి-1లి : స్టూడెంట్స్ కు ఇంటర్మీడియట్ వరకు (విచక్షణతో కూడిన మొబైల్ వాడకం),

కేటగిరి-2: డిగ్రీ అండ్ above స్టూడెంట్స్ కు (తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్రలి) అనే అంశాల మీద విద్యార్థులకు "ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వర్తించడం జరుగుతుంది ఆన్లైన్లో 24 అక్టోబర్ 2024 వరకు సమర్పించవచ్చును. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు అభ్యర్థులను కమిషనరేట్ లో బహుమతుల ప్రధానం చేసి, తదుపరి ఈ ముగ్గురు అభ్యర్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయిలో, కమీషనరేట్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సంపాదించాలని అన్నారు

పోలీసులకు వ్యాసరచన పోటీలు: కేటగిరి-1: కానిస్టేబుల్ అధికారి నుండి ఏ ఎస్.ఐ స్థాయి అధికారి వరకు.. ( సమాజంలో పోలీసు ప్రతిష్టను మెరుగుపరచడంలో నా పాత్రకేటగిరి-2 : ఎస్.ఐ స్థాయి అధికారి మరియు పై స్థాయి అధికారులకు లి (దృఢమైన శరీరంలో దృఢమైన మనసులి) వ్యాసరచన పోటీలు నిర్వహించబడతాయని ెలియజేశారు. ఈ వ్యాసరచన పోటీలను తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ భాషలలో నిర్వహించాలని, 500 పదాలకు మించకుండా వ్యాసరచనలో పాల్గొని, ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి అవార్డుల ప్రధానం మరియు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత లభిస్తుందని తెలియజేశారు.రక్తదాన శిబిర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పోలీస్ అమరవీరుల స్మరిస్తూ పోలీస్ వారి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహణ మరియు పోలీస్ అమరవీరుల కుటుంబాలకు దగ్గరికి వెళ్లి వారి త్యాగాలకు గుర్తుగా నివాళులు అర్పించడం జరుగుతుంది.షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు :లి విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు, పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ, ఇతర పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గించకుండా షార్ట్ వీడియోలను రూపొందించాలని, ప్రతిభ కనబరిచిన మొదటి మూడు ఫోటోలను, వీడియోలను కమీషనరేట్ లో బహుమతి ప్రధానం చేస్తూ, రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్ర పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఫోటోలు, వీడియోలు ఈనెల తేదీ: 20-10-24 లోపు స్పెషల్ బ్రాంచ్ (%చీ×దీ%) కార్యాలయంలో అందించాలి.ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పబ్లిక్ స్థలాల్లో, పోలీస్ అమరవీరుల గురించి తెలుపుతూ పోలీస్ కళా బృందం తో పాటల కార్యక్రమాలు నిర్వహించడం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిదిలోని ప్రధాన కూడళ్ళ వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఈ నెల అక్టోబర్ 21న పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు "పోలీస్ అమరవీరుల సంస్మరణ లో ఘనంగా నివాళులు అర్పిస్తూ "స్మృతి పరేడ్", " పోలీస్ ఫ్లాగ్ డే" కార్యక్రమాలు నిర్వహిస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐ.పీ.ఎస్., (ఐజీ) తెలియజేశారు.

# పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం హేయమైన చర్య.

**అధికార పార్టీ తాటాకు చప్పులకు భయపడేది లేదు ...అధికార ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి పై శా చిక ఆనందం పొందుతుంది..అధికార పార్టీ నాయకుల అండదండలతో ప్రభుత్వ అధికారులు పనిచేస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారు ...ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే టిఆర్ఎస్ కే పట్టం ..**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్**



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 16 (అక్షరంన్యూస్)**
తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో బుధవారం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న ఇంట్లో జరిగిన టిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా తాత మధుసూద న్ మాట్లాడుతూ మా కార్యకర్తలను అక్రమ కేసులు పెట్టి జైల పాలు చేసి మమ్ముల ను అప్రతిష్ట పాలు చేస్తున్న అధికార పార్టీ నాయకులకు మా కార్యకర్తలను మా నాయకులను అణిచివేయాలని చూస్తే ఎవరు భయపడేది లేదని ఎవరు భయపడవద్దని ఉద్యమాలకు పురిటి గడ్డ తిరుమలాయపాలెం మండలమని ఇలాంటి తాటాకు చప్పులకు భయపెడితే లేదని పోలీసులు కేసులు కొత్త కాదు జైలు గోడలు కొత్త కాదు మమ్మల్ని అనగా తొక్కాలని చూస్తే అంతకంతకు వాళ్లే దిగజారి పోతారని పార్టీ క్యాడర్ని అప్రతిష్టపాలు చేయాలని అధికారపక్ష వారు చూస్తున్నారని కార్యకర్తలు ఎవరు కూడా మనోధైర్యం చెడకూడదని ఎవరు నిరాశకు లోను కాకూడదని కమ్యూనిస్టు భావాలు కలిగిన వీరన్న మా ఉద్యమ పార్టీలో చేరి అతని ఎదుగుదలను ఓర్వలేని కొంతమంది దుర్మార్గులు అక్రమ కేసులు పెట్టి వేధించడం సరైనది కాదని భాష బోయిన వీరన్న ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తు మా కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటున్నామని మా కార్యకర్తల జోలికి వస్తే చూస్తూ ఊరుకునేది లేదని పార్టీని కార్యకర్తలను అనగా తొక్కాలని ప్రయత్నాన్ని మానుకోవాలని మేము 10 సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి పలు అభివృద్ధి పథకాలు సంక్షేమ ఫలాలు సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రానికి అందించినామని మీకు ఇప్పుడు ఒక అవకాశం వచ్చిందని దానిని వినియోగించుకుని ప్రజలకు మంచి సేవ చేస్తారని ప్రజలు కట్టారని మీరు ప్రజా దుర్వినియోగం చేస్తున్నారని మా కార్యకర్తలపై క్రమ కేసులు బనాయిస్తూ కార్యకర్తలు నిరాశపర్చ ప్రయత్నం చేస్తున్నారని ఇకనైనా ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకొని ప్రజాసేవకే అంకితం అవ్వాలని లేదంటే ప్రజలు మీకు ఏ విధమైన తీర్పులిచ్చే ప్రభుత్వానికి మీకు పట్టం కట్టారు అదేవిధంగా మిమ్మల్ని పెట్టే రోజు దగ్గరలో వస్తుందని ఈ సందర్భంగా తాతా మధు మాట్లాడడానికి మీ మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతుందని ఈ 10 నెలల్లో మీరు ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారో మీరే చెప్పాలని ప్రజలు అన్ని గమనిస్తున్నారని మీకు ఏ రకమైన బుద్ధి చెప్పాలో ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు తిరుమల రావు గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమణ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాషా బోయిన వీరన్న కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు మాజీ సర్పంచులు కొండ బాల వెంకటేశ్వర్లు పరికపల్లి చంద్రశేఖర్ బోడ మంచ నాయక్ భాష బోయిన శైలజ తమ్మిర వెంకటరెడ్డి దివ్వెల శ్రీనివాస్ పోట్ల జగదీష్ అన్యపర్తి ఉప్పయ్య లపంగి రాములు పోట్ల రామచంద్రయ్య మట్ట వెంకటయ్య అన్నెపర్తి దర్గయ్య గాదరి బాబు నవీన్ యాకయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరూవాడా యువనేత జన్మదిన వేడుకలు -

**సోషల్ మీడియాలో చావా శివరామకృష్ణ ట్రెండ్ ... ఘనంగా చావా శివరామకృష్ణ జన్మదిన వేడుకలు ..**




**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 16 (అక్షరంన్యూస్ )**
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ :చావా శివరామకృష్ణ పుట్టిన రోజు వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఊరూవాడా కేకులు కట్ చేసి తమ యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సామాజిక మాధ్యమాలలో పోస్టులతో హోరెత్తిస్తున్నారు. దీంతో 'హ్యాపీబర్త్? డే ప్యూర్ లీడర్ "హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్ అవుతోంది. పుట్టినరోజు వేడుకలనుహాజరు అయిన చావా శివరామకృష్ణ తిరుమలాయపాలెం బస్టాండ్ సెంటర్ లొ కేక్ కట్ చేసి అభిమానులతో జన్మదిన వేడుకలను జరుపుకున్నారు అనంతరం ఎర్రగడ్డ గ్రామంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో చావా శివరామకృష్ణ పాల్గొని ఆయన అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చావా శివరామకృష్ణ చిత్రపటంతో ర్యాలీ చేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయంలో పార్టీ నేతలు శివరామకృష్ణ పేరుతో పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువత ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.ఈ వేడుకల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని, కేక్ కట్ చేసి పంచిపెట్టారు చావ శివరామకృష్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని మత పెద్దలు సర్వమత ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి నాయక్ ,మాజీ ఎంపీటీసీ గుగ్గిల అంబేడ్కర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మిరియాల విక్రం రెడ్డి, పోట్ల కిరణ్. మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ సైపుద్దీన్ సిరి గద్దె ఉపేందర్ బత్తుల రవికుమార్ మేకల సైదులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్ చావా శివరామకృష్ణ యువసేన సభ్యులు దూది మెట్ల వెంకట్ యాదవ్, రావూరి యాకూబ్ రావు దొడ్డ గురవయ్య గుగులోత్ సురేష్ నాయక్ సోమనబోయిన మహేష్ బెల్లం రమేష్, బెల్లం రాము పోలేపొంగు, నరసింహారావు, కుమ్మరి కుంట్ల నాగరాజు. షేక్ డాన్ జడల రమేష్ షేక్ సైదా అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్ ఇస్ రాయిబర్స్మెంట్ విడుదల చేయాలి- వక్తల డిమాండ్..

**ఖమ్మంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం.. ఖమ్మం కేంద్రంగా ఐక్య ఉద్యమాలకు శ్రీకారం..**




**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 16 (అక్షరంన్యూస్)**

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ గందరగోళ పరిస్థితిలో ఉందని, విద్యా రంగంపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించి పెండింగ్ స్కాలర్ షిప్ %డ% ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని పీ డీ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ల నాగరాజు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికల రామకృష్ణ, ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, ఆర్జెసి కృష్ణ లు లు డిమాండ్ చేశారు. స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వి వెంకటేష్ అధ్యక్షతన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగం పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గత మూడు ఏళ్లుగా విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్షిప్ బకాయిలు 2500 కోట్ల రూపాయలు, రియంబర్స్మెంట్ 4000కోట్లకు పైగా బకాయిలు విడుదల చేయకుండా జప్యం చేస్తున్నారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుల పట్ల ప్రభుత్వ అనుసరిస్తున్నటువంటి నిర్లక్ష్య వైఖరి వీడనాడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంటే ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలలోని ఎక్కువమంది విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారన్నారు. డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు మూడు రోజుల నుండి నిరవధిక బంద్ చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరతనట్లు వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. విద్యారంగ సమస్యలు చెప్పుకోవడానికి ప్రత్యేక విద్యాశాఖ మంత్రి లేకపోవడం, విద్యాశాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సీఎం కలువపోవడం వల్ల విద్యా శాఖలో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదురవు తున్నాయన్నారు. విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని వెంటనే కేటాయించాలని వారు కోరారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై సిఎం దృష్టి పెట్టడంలేదని విద్యా రంగం సంబంధించిన పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల లక్షలాది మంది డిగ్రీ, పీజీ విద్యార్థులు మూడు రోజుల నుండి కళాశాలలు బంద్ ఉండటంతో ఇంటి వద్దే ఉండే పరిస్థితి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చించకుండా మౌనంగా ఉండటం సమంజసం కాదన్నారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని కారణంగా నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అధికారం ఇస్తే వారు విద్యారంగం పట్ల అలసత్వం ప్రదర్శించడం తగదన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ 18న పెద్ద ఎత్తున ఛలో కలెక్టరేట్, దశల వారిగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఖమ్మం జిల్లా వేదికగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సంఘం నాయకులు కోట అప్పిరెడ్డి, మోహన్ రెడ్డి, కిరణ్ శౌరి, నవీన్, బొమ్మ సత్య ప్రసాద్, డేర్ కిరణ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్ లు ప్రసంగించారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు టి లక్ష్మణ్, ప్రవీణ్ ,సుధాకర్, రాజు, సాయి, మన్సూర్, చంద్రశేఖర్ , పృథ్వి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రావినూతల చర్చి నిర్మాణానికి మంత్రి పొంగులేటి రూ.20వేల విరాళం..



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 16 (అక్షరంన్యూస్)**

బోనకల్ : మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల విజ్ఞప్తి మేరకు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రావినూతల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చికి రూ. 20వేలను బుధవారం ఉదయం ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో విరాళంగా అందించారు. భవిష్యత్తులోనూ చర్చి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విరాళం అందుకున్న చర్చి నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, చర్చి నిర్వాహకులు ఏసుపోగు ప్రభాకర్, తాళ్లూరి రత్నం, తాళ్లూరి ఏసు, తుడుం ప్రసాద్, తాళ్లూరి సామియేలు, కాంపాటి జాన్, తాళ్లూరి వెంకటి తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్ నగర విస్తరణకు సకల చర్యలు తీసుకుంటాం..

**హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగితే నిర్మాణరంగం విస్తరిస్తుంది...**

**బిల్డర్ల సమస్యలను గౌరవించి పరిష్కరిస్తాం..బిల్డర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు..**

**హైదరాబాద్ నగర అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించాము.. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 16 (అక్షరంన్యూస్)**



హైదరాబాద్ నగరాన్ని బాగా విస్తరింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది, విస్తరణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంలో వెనుకాడే ప్రసక్తే లేదని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో బిల్డర్స్ తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమావేశమయ్యారు. బిల్డర్స్ సమస్యలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉందన్న విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , యావత్ మంత్రిమండలి మీతో పంచుకోవాలని కోరినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బిల్డర్లకు తెలిపారు. హైదరాబాద్ నగరం విస్తరణలో బిల్డర్స్ పాత్ర బలంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం మనస్ఫూర్తిగా కోరుకుంటుంది అని తెలిపారు. హైదరాబాద్ ను విశ్వ నగరంగా మార్చేందుకు తాజా బడ్జెట్లో పదివేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ కోసం మాత్రమే వీటిని ఖర్చు చేస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, వరల్డ్ క్లాస్ స్టేడియం లు , స్కిల్ యూనివర్సిటీ వంటి గొప్ప ప్రాజెక్టులతో హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నిలపబోతున్నామని వివరించారు. రాష్ట్రంలో నిర్మాణ రంగాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు బిల్డర్స్ కోరిన విధంగా బ్యాంకర్స్ తో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రధాన ప్రభుత్వ శాఖల ద్వారా బిల్డర్స్ కోరుకున్న విధంగా స్పష్టత ఇప్పిస్తామని బిల్డర్లకు డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. హైదరాబాద్ నగర రాజ్యాంగ విస్తరించింది. ప్రస్తుతం ఉన్న చెరువులు, కుంటలు కాపాడుకొని భవిష్యత్తు తరాలకు అందించాలనే ఉన్నత లక్షమే తప్ప ఈ ప్రభుత్వానికి మరో ఉద్దేశం లేదని వివరించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని పెంచితేనే నిర్మాణరంగం పెరుగుతుంది, మూసీ నదిని పునర్జీవింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం బలంగా భావిస్తుందని తెలిపారు. అనేక దశాబ్దాలుగా ఉన్న చెరువులు, కుంటలు క్రమంగా కనుమరుగవుతున్నాయి, వాటిని కాపాడుకొని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన గురుతర బాధ్యత మనందరిపైన ఉందని వివరించారు. బిల్డర్స్ సంపద సృష్టికర్తలు.. మీ సమస్యలను గౌరవించి పరిష్కరిస్తాం.. రాష్ట్ర ప్రభుత్వం మీతో ఉంది.. రాష్ట్రంలో నిర్మాణరంగం ఎదగాలని యావత్ మంత్రి మండలి బలంగా కోరుకుంటుందని తెలిపారు. సమస్యలపై ఒక కమిటీ ఏర్పాటు చేసుకుంటామని బిల్డర్స్ అభిప్రాయం వ్యక్తం చేశారు, మీ అభిప్రాయాన్ని స్వాగతిస్తున్నాను అని తెలిపారు. అన్ని అంశాలు ముఖ్యమంత్రితో చర్చించి తగు నిర్ణయం చేస్తామని తెలిపారు.హైదరాబాద్ నగర అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించారు: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిరాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా హైదరాబాద్ నగరం అభివృద్ధికి పదివేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తెలిపారు. బిల్డర్ల సమస్యల పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టి పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. ఆ ఆలోచన మేరకే బిల్డర్స్ తో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బిల్డర్ లకు సంబంధించిన ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తాం.. సరైన రీతిలో స్పందిస్తాం, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందని బిల్డర్స్ కు హామీ ఇచ్చారు. హైదరాబాద్ ను గొప్ప నగరంగా తీర్చేందుకు రాష్ట్ర క్యాబినెట్ యావత్తు ప్రతిరోజు పనిచేస్తుందని తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, తెలంగాణ %ఛీవఋఅ% అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి, హైదరాబాద్ credai ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి, credai మాజీ ప్రెసిడెంట్ శేఖర్, NAREDCO ప్రెసిడెంట్ విజయ సాయి, తెలంగాణ బిల్డర్స్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రావు, తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జఫర్గడ్ కాంగ్రెస్ నాయకుల ఆవేదన



**జఫర్ గడ్,అక్టోబర్16, అక్షరంన్యూస్**

: గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ జెండా మోసిన వారు కాకుండా కొత్తగా పార్టీలో వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులు జఫర్గడ్ మండల కేంద్రంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో పాత వారికి కాకుండా పార్టీ మారి వచ్చిన కొత్తవారికి ప్రాధాన్యత ఇస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. గ్రామాలలో కాంగ్రెస్ జెండాలను భుజాలపై వేసుకొని కేసులకు పాలై చివరికి అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేసిన కాంగ్రెస్ నాయకులను అవమానిస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా కాంగ్రెస్ అధిష్టాన నాయకులు పార్టీలో కొత్తగా వచ్చిన వారికి కాకుండా గత కొన్ని ఏళ్లుగా కాంగ్రెస్ జెండాను నమ్ముకున్నా కార్యకర్తలను ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు.ఈ విషయం అధిష్టానంకి తేలుపుతాం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకపోతామన్నారు.ఈ కార్యక్రమంలో విలేకరులతో మాట్లాడుతున్న మాజీ జడ్పీటిసి పట్టపూరి సదయ్య గౌడ్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ రడపాక రాజ్ కుమార్,నియోజకవర్గ యువజన నాయకులు తాటికాయల రాజేందర్ మండల అధికార ప్రతినిధి యండి ముఖ్తార్ ఆలీ మండల నాయకులు ఉల్లి శివరాజ్ ,మాజీ ఉపసర్పంచ్ నంచర్ల లత యాదగిరి, మర్రి రమేష్,బానోతు లచ్చిరాం నాయక్ ,మండలం లోని వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు బిక్షపతి,నీలం రాజయ్య,సముద్రాల సత్యనారాయణ సీనియర్ నాయకులు నీలం రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు రడపాక దానియేలు, నీలం శేఖర్, కందిక అఖిల్, ఇల్లెందులో అశోక్,దాట్ల కార్తీక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూనిక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆఫీసును ప్రారంభించిన... డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 16 (అక్షరంన్యూస్)**



ఖమ్మం ఆర్ టిఏ ఆఫీస్ రోడ్డు, నుండి కొత్త మున్సిపాలిటీ రోడ్డు వద్ద యూనిక్ ఫైనాన్స్ సర్వీసెస్ యూజ్డ్ కార్స్ అండ్ కమర్షియల్ వెహికల్స్ ఆల్ టైప్స్ ఆఫ్ లోన్స్ ఆఫీసు నూతనంగా ప్రారంభించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కార్యాలయాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ నూతన వాహనాలకు, మరియు ఇతర వాహనాలకు ఫైనాన్స్ సౌకర్యం ఇతర ఫైనాన్స్ ఆఫీసుల కంటే దీటుగా, పోటీ తట్టుకోవాలంటే ఆకర్షించే పథకాలను పెట్టడం మంచిదని, తక్కువ వడ్డీతో తక్కువ లాభాలతో వాహనదారులకు ఫైనాన్స్ సౌకర్యం కల్పించాలని సూచించారు. కార్యాలయ నిర్వాహకులు మాట్లాడుతూ అన్ని రకాల వాహనాలకు తక్కువ వడ్డీకే ఫైనాన్స్ సౌకర్యం కల్పించబడుతుందని, తాకట్టులో ఉన్న వాటిని విడిపించి ఫైనాన్స్ సౌకర్యం కల్పించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్.కె పతే మహమ్మద్, అంబటిపూడి సత్యం రాయల ఉపేందర్, సింగం వెంకన్న పుచ్చకాయల వంశీ, తుపాకుల రమేష్ మారిశెట్టి కృష్ణవంశీ, సింగం యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## విధులలో చేరిన విద్యుత్ ఉద్యోగులు




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 16 అక్షరం న్యూస్**

రామగిరి, కమాన్ పూర్ మండలంలో బుధవారం పలువురు ఎన్.పి.డి.సీ.ఎల్ విద్యుత్ ఉద్యోగులు విధులలో చేరారు. ఉద్యోగుల బదిలీల ప్రక్రియలో భాగంగా వీరందరూ బదిలీపై వచ్చారు. బేగంపేట సెక్షన్ పరిధిలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్ (రామగిరి), లైన్ ఇన్స్పెక్టర్ లు ఏ.నాగరాజు (ముస్త్యాల), జి నవీన్ కుమార్ (బేగంపేట్), లైన్ మెన్ లు బి.శివకుమార్ (రామగిరి), సిహెచ్ రాజేందర్ (ముస్త్యాల), ఏ శ్రీనివాస్ (కల్వచర్ల), వి.రమేష్ (బేగంపేట), అసిస్టెంట్ లైన్ మెన్ లు ఏం.నాగరాజు (సుందిల్ల), జే.రాజేష్ ( ముస్త్యాల) లు రత్నాపూర్ సబ్ స్టేషన్ లో సబ్ ఇంజినీర్ కమ్మరికుంట సతీష్ ను కలిసి విధులలో చేరారు.కమాన్ పూర్ సెక్షన్ పరిధిలో అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్.అశోక, సబ్ ఇంజనీర్ బీ.శ్రవణ్ కుమార్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ వి.అశోక్, లైన్ ఇన్స్పెక్టర్ ఓ.సత్యనారాయణ రావు, లైన్ మెన్ లు కలవేన. ఓదేలు (టౌన్) , బి.నాగరాజు (జులపల్లి), ఎల్.ఏం. ఓ లు పి.రఘుపతి రెడ్డి, జే.శ్రీధర్ బాబు, అడిషనల్ లైన్ మెన్ ఏం.శ్రీనివాస్ (టౌన్), సి జూనియర్ లైన్ మెన్ పి.వెంకట స్వామి (పెంచికల్ పేట)లు విధులలో చేరారు.

## ఏనుకూరు మండలంలో 20 ఎస్ జిటి లకు 20 ఎస్జీటీలు పూర్తి ..



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 16 (అక్షరంన్యూస్)**

బుధవారం ఏనుకూరు మండల పరిధిలోని ఖాళీగా ఉన్న 20 ఎస్జీటీ పోస్టులకు 20 మంది నూతన ఉపాధ్యాయు లు లు రావడం జరిగిందని పి ఆర్ టి యు మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు చింతా రాజు,బత్తుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం 12:00 కల్లా వీరు తమ తమ పాఠశాలలో జాయిన్ హాజరయ్యారు.

## సిపిఎం సానుభూతిపరుడు సుంకర నర్సయ్య కిఘన నివాళి...

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 16 (అక్షరంన్యూస్)**



తల్లాడ మండల పరిధిలోని నరసరా వుపేట గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతిపరుడు సుంకర నర్సయ్య వయస్సు 70 అనారోగ్య కారణంతో మృతి చెందారు. వారికి భార్య కుమారుడు ఉన్నారు మరణ వార్త తెలుసుకున్న సిపిఎం మండల కమిటీ సీనియర్ నాయకులు సేలం సత్యనారాయణ రెడ్డి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని కష్టాలు వచ్చినా నమ్మిన సిద్ధాంతం కోసం పేదల కోసం ఎత్తిన ఎర్రజెండాను దించకుండా తన చివరి శ్వాస వరకు పార్టీ అభివృద్ధి కోసం పని చేశారని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ తల్లాడ మండలం కమిటీ వైపు నుండి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు నల్లమోతు మోహన్ రావు పులి వెంకట నరసయ్య పారసాని వెంకటయ్య శనక్కాయల మోహన్ రావు సుంకర కృష్ణయ్య సుంకర పెద నర్సింహారావు శనక్కాల నరసింహారావు సేలంకే వెంకట నరసయ్య తోట సత్యనారాయణ నల్గొండ శ్రీనివాసరావు దొనకొండ కృష్ణారావు గోపిశెట్టి నరేష్ సుంకర కృష్ణారావు గోన పెద్ద వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనపై కిషన్ రెడ్డి వాఖ్యలు హాస్యాస్పదం..

**కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్**

**ఖమ్మం/వైరా అక్టోబర్ 16 (అక్షరంన్యూస్)**



రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పాలన పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన అంటూ వరంగల్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడిన తీరును ఆయన ఖండించారు. ప్రజాపాలన క్రేజ్ ను జీర్ణించుకోలేక కిషన్ రెడ్డి కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనపై మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదని స్పష్టం చేశారు. విభజన హామీలను పక్కన పెట్టి, కేంద్ర బడ్జెట్లో తెలంగాణ కు అన్యాయం చేసినప్పుడు నోరు విప్పని కిషన్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ ను విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ చురకలంటించారు.

## డయాలసిస్ యూనిట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని..

**పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ..**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ మండలం / అక్టోబర్ 16 / అక్షరం న్యూస్ - పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రా ప్రారంభ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో పాటుగా కొత్తగూడెం కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 70 లక్షల రూపాయలతో పాల్వంచలో 5 బెడ్లతో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. దీనివల్ల పాల్వంచ మరియు చుట్టు ప్రక్కల ప్రాంతంలోని డయాలసిస్ పేషెంట్లు ఉపయోగించుకునేందుకు ఎంతో సులభంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల ప్రజలతో పాటు డీ సీ ఏం ఎస్ చైర్మన్ కొత్వాల.శ్రీనివాసరావు, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన



శంకరపట్నం/కరీంనగర్/అక్టోబర్ 16/ అక్షరం న్యూస్..

శంకరపట్నం మండలం మెట్పల్లి జడ్పీహెచ్ఎస్ లో బుధవారం విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించిన ఎస్సై రవి. మాట్లాడుతూ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా యువత పనిచేయాలని కోరారు. నేటి తరంలో విద్యార్థులు సరదాలు, సెల్ఫోన్లకు,మందుకు డ్రగ్స్ కు అలవాటై తమ విలువైన జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని అన్నారు. విద్యార్థిని దశలో చెడు స్నేహాలతో సిగరెట్టు, మందుకు అలవాటు పడి మత్తుపదార్థాలపై బానిసలవుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు చదువులో వెనుకబడడం, పరీక్షలు సరిగా రాయకపోవడం,ఒంటరిగా ఉండడం,ప్రవర్తనలో మార్పు లను గమనిస్తూ ఉండాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నేర్పిన విద్యాబుద్ధులతో, క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె దావకానకు భూమి పూజ

**-ప్రజా శ్రేయస్సు ప్రభుత్వ లక్ష్యం.**

**-బత్తిని శ్రీనివాస్ గౌడ్.**



శంకరపట్నం/ కరీంనగర్/అక్టోబర్ 16/ అక్షరం న్యూస్...

శంకరపట్నం మండలం కేశవపట్నం నూతన గ్రామపంచాయతీ ఎదురుగా బుధవారం కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మరియు మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ పల్లె దావకాన భవనానికి భూమి పూజ చేశారు. బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వైద్య సేవలు అందించాలని ముఖ్య ఉద్దేశంతో ప్రభుత్వం వైద్య,విద్యకు పెద్దపీట వేస్తుందన్నారు. పల్లెల్లో ప్రజలు రోగాల బారిన పడడంతో కార్పొరేట్ వైద్యం అందించక పలుచోట్ల మృత్యువాత పడ్డ సంఘటనలను గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయాలనే ఆరోగ్య మహిళ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉంటే ఇల్లు బాగుంటుందన్నారు. మహిళలు ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ మీస రమేష్, సిహెచ్ఓ భాస్కర్, హెల్త్ సూపర్వైజర్ అనిల్,మండల అధ్యక్షుడు బసవయ్య,బండారి తిరుపతి,ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

# పద్మశాలిలలో రాజకీయ చైతన్యం రావాలి....

**●రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి**

**●స్వర్గీయ మచ్చ ప్రభాకర్ సేవలు మరువలేనివి**

**●తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామర్తపు మురళి**



కరీంనగర్/బ్యూరో/అక్టోబర్ 16(అక్షరం న్యూస్)

పద్మశాలిలలో రాజకీయ చైతన్యం రావాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలు సత్తా చాటాల్సిన అవసరం ఉందని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామర్తపు మురళి అన్నారు.. తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కరీంనగర్లోని పద్మశాలి సంక్షేమ ట్రస్టు భవనంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం కొట్లాడి తెలంగాణ సాధించుకుందామని, అలాగే పద్మశాలీలు సైతం చట్టసభల్లో గుర్తింపు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. 20 ఏళ్ల క్రితం రాజకీయంగా పద్మశాలీలు ఎంతో ముందుండేవారిని నేడు అవకాశాలను చేజార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వర్గీయ తెలంగాణ ప్రాంత రాష్ట్ర మాజీ అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రావు తెలంగాణ పద్మశాలి సంఘానికి ఆణిముత్యం లాంటి వాడని అన్నారు. సంఘం కోసం విశేషంగా కృషి చేసేవాడని కొనియాడారు. వారి స్ఫూర్తి, ఆశయాల కోసం తెలంగాణ పద్మశాలి సంఘం ముందుకు వెళుతుందని అన్నారు. వారి ఆశయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తున్నామని అన్నారు. చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం అభినందనీయం అన్నారు. సంఘం ఐక్యత కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వర్గీయ మచ్చ ప్రభాకర్ రావు పద్మశాలి శంఖారావం పేరుతో హైదరాబాద్ లో పద్మశాలీల ఐక్యత కోసం భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంఘం అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశాడని కొనియాడారు. తన ఉద్యోగ విరమణ అనంతరం 20 గంటల స్థలాన్ని మార్కండేయ దేవాలయానికి కేటాయించడం గొప్ప విషయం అన్నారు. ప్రభాకర్ రావు వర్ధంతి డిసెంబర్ లో నిర్వహించడం జరుగుతుందని అతని జీవిత చరిత్రను పుస్తక రూపంలో విడుదలచేయనట్లు పేర్కొన్నారు. తెలంగాణ పద్మశాలి సంఘం ప్రాథమిక సభ్యత్వం 10 రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. గడువు పూర్తయిన జిల్లాలలో పద్మశాలి జిల్లా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. 33 జిల్లాల్లో పద్మశాలీలు రాజకీయంగా బరిలో ఉండాలని అందుకు తెలంగాణ పద్మశాలి సంఘం అండగా ఉంటుందని అన్నారు. వచ్చే తెలంగాణ ప్రభుత్వం మార్చిలో తెలంగాణ పద్మశాలి సంఘం అనుబంధంతో అఖిలభారత పద్మశాలి సంఘం పదివేల మందితో భారీ మహాసభను ఏర్పాటు చేస్తామని తెలిపారు. 20 సంవత్సరాలుగా పద్మశాలీలు రాజకీయంగా రాణించడం లేదన్నారు. మహబూబ్ నగర్ లో స్వర్గీయ మచ్చ ప్రభాకర్ రావు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు పద్మశాలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మెతుకు సత్యం లక్ష రూపాయలు విరాళంగా అందజేస్తారని ప్రకటించడం రాష్ట్ర సంఘానికి గర్వకారణం అన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు ఆర్థిక నివేదికను, పలు అంశాలను కార్యవర్గంలో చదివి వినిపించారు. అంతకుముందు స్వర్గీయ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజలను గావించారు. సాధించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, పద్మశాలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మెతుకు సత్యం, రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ వాసాల రమేష్, రాష్ట్ర కార్యదర్శి వొళ్లాల కృష్ణహరి, రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షుడు బోల్ల శివకుమార్, జాతీయ యువజన సంఘం అధ్యక్షుడు అవ్వారి భాస్కర్, రాజకీయ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు బొమ్మ ప్రవళిక, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర మీడియా అధ్యక్షులు బొమ్మ అమరేందర్, ప్రధాన కార్యదర్శి మార్త ప్రకాష్, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి బొమ్మ రఘురాం, మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, వివిధ అనుబంధ విభాగం అధ్యక్షులు స్వర్గం మల్లేశం, పోలు సత్యనారాయణ, దూడం శ్రీనివాస్, గుడిమల్ల శ్రీకాంత్, కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ, లెక్కల వేణుగోపాల్ ,మాజీ జెడ్పిటిసి ఇప్పలపల్లి సాంబయ్య, మాజీ ఎంపీపీ ఆరకాల వీరేశలింగం, గడ్డం వెంకటేశం, జిల్లా నాయకులు ది కొండ లక్ష్మీనారాయణ, ఓద్నాల రవీందర్, జక్కని ప్రభాకర్, స్వర్గం నరసయ్య, వేముల చంద్రశేఖర్, ఎల్ల మహేష్, నర్సప్ప వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన గుమ్లాపూర్ గ్రామస్తులు



చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 16 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంనకు చెందిన శివరాత్రి తిరుపతి,కూతుర్లకు గత వారం రోజుల క్రితం గుమ్లాపూర్ నుండి చొప్పదండికి బైక్ పై వెళ్తుండగా వారి బైకు కి ప్రమాదం జరగటం తో ప్రమాదం లో శివరాత్రి తిరుపతి, వారి కూతుర్లకు గాయాలు కావడంతో వారి యొక్క ఆర్థిక పరిస్థిత అధ్వానంగా ఉండడంతో ఆసుపత్రిలో వైద్య ఖర్చులు భరించుకోలేని పరిస్థితిలో ఉన్నందున గ్రామస్తులందరూ ఏకమై వారి కుటుంబానికి అండగా ఉండి అందరు కలిసి వారి కుటుంబానికి మానవత దృక్పదముతో 1,10,000 (ఒక లక్ష పది వేల రూపాయలు) జమ చేసి గ్రామస్తుల ఆధ్వర్యంలో శివరాత్రి తిరుపతి భార్యకు అందజేసినారు.భవిష్యత్తులో నిరుపేదలకు ఇలాంటి ఆర్థిక సాయం చేయాలని గ్రామ పెద్దలు కొనియాడారు .నిరుపేద కుటుంబానికి అండగా ఉండి వారికి ఆర్థిక సాయం చేసిన వారందరికీ గ్రామస్తులందరూ ధన్యవాదాలు తెలిపినారు ఆర్థిక సాయం పాల్గొన్న వారిలో గుమ్లాపూర్ మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ ,మునిగాల రాజేందర్,మండల లక్ష్మయ్య ,లింగాల నందు,రాజమౌళి, కోలపురి శ్రీనివాస్,కోట శ్రీనివాస్, ఉప్పు లక్ష్మయ్య ,అమనగంటి శంకరయ్య,వెదిరే రాజయ్య,దుంపల శ్రీనివాస్ ,కోలపురి కార్తీక్, చిర్ర మల్లేశం,కర్ర సందీప్,కొత్తూరు సురేష్,కార్తీక్ ,శ్రీనివాస్ ,కర్ర కాంతం, గద్దె శంకరయ్య,తిరుమల్, వెంకటస్వామి,గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ అనస్థీషియా డాక్టర్ల దినోత్సవ వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 16/ అక్షరం న్యూస్ : ప్రపంచ అనస్థీషియా డాక్టర్ల దినోత్సవం సందర్భంగా భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్లో గల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో భద్రాచలం లో ఉన్నటువంటి అనస్థీషియా డాక్టర్లందరూ ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా డాక్టర్ కోటిరెడ్డి చరవాణి లో మాట్లాడుతూ భద్రాచలం లోని అనస్థీషియా డాక్టర్లు మరియు భద్రాచలం లోని ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు.డాక్టర్ లోకేష్ మాట్లాడుతూ సర్జరీలు జరిగేటప్పుడు అనస్థీషియా డాక్టర్ల యొక్క ప్రముఖ్యత మరియు వారి విలువైన సేవలు గురించి కొనియాడారు.డాక్టర్ మల్లేష్ మాట్లాడుతూ అనస్థీషియా రంగంలోని వైద్యులు ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లోని వారి యొక్క వెలకట్టలేని పాత్ర గురించి గుర్తు చేశారు.డాక్టర్ రమేష్ చంద్ర గారు మాట్లాడుతూ ఆంగ్ల అక్షరమాల లో మొదటి వరస లో ఎలా ఉంటుందో, ప్రపంచంలోని అనస్థీషియా వైద్యులు మొదటి వరసలో ఉండి మానవాళికి సేవలు అందిస్తున్నారు అని తెలిపారు. డాక్టర్ శివరామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోని డాక్టర్స్ అందరి యొక్క ఆయువుప్రామాణాలతో పోలిస్తే అనస్థీషియా వైద్యులు తొందరగా మృత్యువాత పడుతున్నా కానీ, మానవాళి క్షేమం కోసం తమ ప్రాణాలను కూడా లెక్క చేయకుండా పాటు పడుతున్న అనస్థీషియా వైద్యులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ట్రేజరర్ డాక్టర్ సురేష్ కుమార్ భద్రాచలం లోని అనస్థీషియా వైద్యులు అందరికీ శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో అనస్థీషియా వైద్యులు అబ్దుల్ లతీఫ్ , నిఖిత, రమేష్ చంద్ర, లోకేష్, మల్లేష్, శివరామకృష్ణప్రసాద్ మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ట్రేజరర్ డాక్టర్ సురేష్ కుమార్ పాల్గున్నారు.ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు, సిటీ స్టైల్ జిమ్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు

## మరణించిన నరసింహా రావు కుటుంబాన్ని ఆదుకోవాలి యం బి నర్సారెడ్డి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ అక్టోబర్ 16/ అక్షరం న్యూస్ : హరిత టూరిజం లో పనిచేస్తూ గుండెపోటుతో మరణించిన నరసింహ రావు కుటుంబాన్ని ఆదుకోవాలి యం బి నర్సారెడ్డి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గత పది సంవత్సరములుగా భద్రాచలం హరిత టూరిజం లో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న ఇసంపల్లి నరసింహారావు గత మూడు నెలలు క్రితం ఆ కారణంగా పని నుంచి తొలగించిన కారణంగా ఇబ్బందులకు గురి చేసిన మేనేజ్మెంట్ మొండి వైఖరి వల్ల మానసిక ఒత్తిడికి గురై ఈరోజు గుండెపోటుతోమరణించిన నరసింహారావు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని వారి కుటుంబానికి ఉపాధి కల్పించాలని సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి హెూటల్ యజమాన్యాన్ని డిమాండ్ చేసినారు చనిపోయిన నరసింహారావుకి భార్య కూతురు ఉన్నది కల్పించి పూజలు చదువుకి భవిష్యత్తుకి ఆర్థిక సహాయాన్ని టూరిజం మేనేజ్మెంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

## మంచినీటి శుద్ధి పై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.

శంకరపట్నం/ కరీంనగర్/అక్టోబర్ 16/ అక్షరం న్యూస్..

శంకరపట్నం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మొగిలి ఆధ్వర్యంలో బుధవారం గ్రామ మంచినీటి సహాయకులకు మొదటి రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఈ కాజా వసియోద్దీన్ హాజరయ్యారు. డి ఈ మాట్లాడుతూ గ్రామలలో మంచినీటి పైపులైన్ల నిర్వహణ,వాటర్ నీటి నాణ్యత పరీక్షలు,క్లోరినేషన్ ప్రక్రి యపై నాలుగు రోజులు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ రాఘవేంద్ర రెడ్డి, మిషన్ భగీరథ శిక్షణ ట్రైనర్లు రవీందర్ రెడ్డి,చారి, మండల పరిధిలోని మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.



# ప్రజలకు అందుబాటులో,సులభ రీతిలో వెసలు బాటులో బజాజ్ ఇన్సూరెన్స్ పాలసీలు

**సామాన్యులకి వెసలు బాటు ఉండేట్లు బజాజ్ అలయన్జ్ పాలసీలు**

**బజాజ్ అలయన్జ్ తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ జనరల్ మేనేజర్ కృష్ణ మోహన్**



అబిడ్స్ /హైదరాబాద్,అక్టోబర్ 16 (అక్షరం న్యూస్ )

ప్రజలకు, సామాన్యులకు అందుబాటులో, వారి సౌలభ్యం మేరకు సులభ రీతిలో పాలసీ లు చెల్లించుకునేలా బజాజ్ అలియాన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ లు ఉన్నాయని బజాజ్ అలియన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్ తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ జనరల్ మేనేజర్ కృష్ణ మోహన్ అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని అబిడ్స్ గన్ ఫౌండ్రి లో తెలంగాణా రాష్ట్ర మీసేవ నిర్వాహకులకు బజాజ్ లైఫ్ పాలసీల గూర్చి కృష్ణ మోహన్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన బజాజ్ లైఫ్ పాలసీ ల గూర్చి వివరిస్తూ బజాజ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ లు ఇప్పుడు సామాన్యులకి అందుబాటులో వున్నాయని, అలాగే వారికీ సౌలభ్యము ఉండేలా, వారికి వెసలు బాటు ఉండేలా పాలసీ ప్రీమియములు కూడా చెల్లించేలా పాలసీలు వున్నాయని తెలిపారు. ప్రస్తుతం బజాజ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఇన్సూరెన్స్ రంగం లో భారత దేశం లో మూడవ స్థానం లో ఉందని, అలాగే క్లయిం లు పరిష్కరించటములో కూడా మంచి స్థానం లో ఉందని అన్నారు.అలాగే తెలంగాణా రాష్ట్రములోని మీసేవ నిర్వాహకులను కూడా బజాజ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో అడ్వయిజర్ గా చేరి మీ మీసేవ లకు రోజూ వచ్చే కస్టమర్ లకి బజాజ్ పాలసీ ల గూర్చి వివరిస్తూ, ప్రజలకు బజాజ్ లైఫ్ పాలసీ లు అందించి మీసేవ నిర్వాహకులు అదనపు ఆదాయాన్ని పొందగలరు అని అన్నారు. మీసేవ నిర్వాహకులు వారి కస్టమర్లకు బజాజ్ పాలసీ ల గూర్చి ఏవైనా సందేహాలు ఉంటే బజాజ్ లైఫ్ ప్రతినిధులు మీమీ మీసేవ కస్టమర్ లకి పూర్తి గా సందేహాలను నివృత్తి చేస్తామని అన్నారు. అలాగే పాలసీ ఇచ్చిన తర్వాత కూడా లైఫ్ ఇన్సూరెన్స్ కస్టమర్ లకి పూర్తి సేవలు అందిస్తాము అని అన్నారు. కార్యక్రమం లో బజాజ్ అలియన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్ తరపున ఏరియా హెడ్ మురళీ మోహన్, బజాజ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ హెడ్ కుందె అపూర్వ, తెలంగాణా రాష్ట్ర మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భైర శంకర్, ప్రధాన కార్యదర్శి మోహిద్, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల బాలరాజ్, ఉదయ్ కుమార్ , ముక్తర్, జాజం శ్రీనివాస్, చల్ల కృష్ణ, కొత్తపల్లి సత్యనారాయణ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన మీసేవ నిర్వాహకులు

# ధాన్య నాణ్యత ప్రమాణాలు లోబడి ఉండాలి .. తిరుపతి



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 16(అక్షరం న్యూస్)

ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు

ఓదెల మండలం లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహన గూర్చి ఒక రోజు శిక్షణ కార్యక్రమంను ఓదెల మండల పరిషత్ సమావేశం మందిరంలో.ఈ శిక్షణలో ఓదెల మరియు కాల్వ శ్రీరాంపుర్ సెంటర్ల నిర్వహకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు శిక్షణలో డీపీఎం తిరుపతి మాట్లాడుతూ దాన్య నాణ్యత ప్రమాణా లకు లోబడి ఉండాలని తేమ శాతం 17 లోపు ఉండాలని ఏ గ్రేడ్ ధాన్యానికి 2320/- కామన్ గ్రేడ్ రకానికి 2300/- మద్దతు ధర ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ పి తిరుపతి ,సీసీ రాజయ్య ఏపీఎం లకు,సీసీ లకు,కమిటీ మెంబెర్స్ కు,బుక్ కీపర్ ఏపిఎంలు లతామంగేశ్వరి,కనకయ్య, సీసీ లు మారెళ్ళ శ్రీనివాస్,మల్లయ్య,కొమురయ్య,విజయ, శారద,హరికృష్ణ,నిర్మల, తిరుపతీదేవి, కనకతార,భవాని,చంద్రకళ, శ్రీరాంపుర్ మండల సమాఖ్య అధ్యక్షురాలు మౌనిక,ఓదెల మండల కార్యదర్శి లలిత లతో పాటు కమిటీ మెంబర్లు,బుక్ కీపర్లు పాల్గొన్నారు

# విద్యార్థులకి నిబంధనలు, చట్టాల గూర్చి అవగాహన



అవగాహన కల్పించిన చొప్పదండి పోలీసులు

చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 16 (అక్షరం న్యూస్ )

చొప్పదండిలోని గర్ల్స్ హైస్కూల్లో మాదక ద్రవ్యాల మీద, ట్రాఫిక్ రూల్స్ మీద, పోక్షో చట్టం గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ శ్రీనివాస్, చొప్పదండి ఎస్ఐ అనూష,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# సంక్షోభంలో విద్యారంగం.

**విద్యను అట్టడుగు వర్గాలకు దూరం చేస్తున్న ప్రభుత్వాలు.**



బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం /16 అక్టోబర్/ అక్షరం న్యూస్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల చర్యల వల్ల అట్టడుగు కులాల,అట్టగుడు వర్గాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం పొంచి ఉందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ విమర్శించారు.బుధవారం విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటూ విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టేస్తున్నదని ప్రజా పాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం మూస ధోరణిని అవలంబిస్తున్నదని,విద్యారంగానికి 15 శాతం నిధులను కేటాయిస్తామని మ్యానిపెస్టోలో ప్రకటించి బడ్జెట్ లో కేవలం 7.3 శాతం నిధులను మాత్రమే కేటాయించిందని,అదేవిదంగా 2014 బడ్జెట్ లో విద్యారంగానికి కేంద్రంలోని మోడీ సర్కార్ 6 శాతం నిధులను కేటాయించగా..2024 నాటికి అవి 2.5 శాతానికి తగ్గించారని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఇప్పటికీ ఉన్న సుమారు 30 వేలకు పైగా పాఠశాలల్లో వసతులు కల్పించి,వాటిని అభివృద్ధి చేయకుండా నియోజకవర్గానికో ఇంటర్నేషనల్ స్కూల్ స్థాపిస్తామని,మండలానికో సమీకృత పాఠశాలను ఏర్పాటు చేస్తామంటూ కాలయాపన చేస్తుందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గత పది నెలల కాలంలో విద్యారంగంలో వచ్చిన,వస్తున్న మార్పులు ప్రభుత్వ విద్యను బలహీన పర్చేలా ఉన్నాయని,పేదలకు,మధ్యతరగతికే కాకుండా ఎగువ మధ్యతరగతి వారికి కూడా విద్యను దూరం చేసే విధంగా ఉన్నాయని వీటి వల్ల అభ్యాసన సంక్షోభం ఇంకా తీవ్రమయ్యే ప్రమాదం ఉందన్నారు.

# 19 వ తేదీ న దిశా కమిటీ సమావేశం. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 16 అక్టోబర్ /అక్షరం న్యూస్ :19వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఐ డి ఓ సి కార్యాలయం లో దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి , జిల్లాకు చెందిన పార్లమెంటు సభ్యులు, జడ్పీ చైర్మన్, శాసనమండలి, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు మరియు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ యొక్క సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో చేపడుతున్న పనుల పై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.

# మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 16 అక్టోబర్/ అక్షరం న్యూస్: ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ చేపడుతున్న ఐసిడిఎస్ ఆక్టివిటీస్, చైల్డ్ ప్రొటెక్షన్, అడాప్షన్ మరియు చైల్డ్ హెల్ప్ లైన్ పై అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ లోప పోషణకు గురైన పిల్లలను సాధారణ స్థితికి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని, ప్రతి అంగన్వాడీ కేంద్రం నందు త్రాగునీటి వసతి, విద్యుత్, మరుగుదొడ్లు మొదలైన కనీస వసతులు కల్పించాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో మునగ, కరివేపాకు, ఉసిరి, చింత మరియు వెలగ మొక్కలు తప్పనిసరిగా నాటాలని ఆదేశించారు. ఈ మొక్కలు నాటి వినియోగించడం ద్వారా విటమిన్ ఏ, సి, డి మరియు క్యాల్షియం పుష్కలంగా వస్తాయని దీని ద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. జిల్లాలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాల వివరాలు, స్థలం వివరాలు అందజేయాలని సిపిడిఓ లను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలు మరియు ఐసిడిఎస్ కార్యాలయం ల నిర్మాణంకు త్వరలోనే స్థలం కేటాయిస్తామన్నారు. జిల్లాలో బాల కార్మికుల నిర్మూలన, బాలల భిక్షాటన మరియు బాల్య వివాహాల నిర్మూలన కోసం డి సి పి యు సమన్వయంగా పనిచేసి జిల్లాను బాలల స్నేహపూరిత జిల్లాగా మార్చాలని అన్నారు. జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో తమ పరిధిలో ఎంతమంది పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలు ఉన్నారో వారి ఖచ్చితమైన వివరాలను నిర్దేశించిన పట్టిక ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. ఖచ్చితమైన వివరాలు నమోదు చేయడం ద్వారా వారి ఆరోగ్య స్థితికి అనుగుణంగా వైద్యశాఖ అధికారులు చర్యలు తీసుకునే అవకాశం ఉందని కలెక్టర్ అన్నారు. సమీక్ష సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనిన, ప్రాజెక్ట్ సీపీడీవోలు, సిడబ్ల్యుసి మెంబర్లు, డి సి పి యు యూనిట్ మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ని కలిసిన ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్16/ అక్షరం న్యూస్ : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భద్రాచలం శాసనసభ్యులు శ్రీ డాక్టర్ తెల్లం వెంకట్రావు ని భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చల్ల గుళ్ళ నాగేశ్వరరావు . కేఎస్ ఎల్వి ప్రసాద్ . డి కృష్ణమూర్తి ,సుబ్బయ్య చౌదరి, రాజబాబు ,శివప్రసాద్, ఐలయ్య, రాజు తదితరులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి పెన్షనర్స్ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించాలని కోరుతూ మెమోరాండం సమర్పించారు , ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి మీకు తప్పనిసరిగా స్థలాన్ని కేటాయిస్తానని భవన నిర్మాణానికి కూడా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, కొండిశెట్టి కృష్ణమూర్తి, వెంకటరెడ్డి, ఎండి నవాబ్, రత్నం రమాకాంత్. తిరుపతిరావు. రమేష్ గౌడ్ బొంబోతుల రాజీవ్, తదితర నాయకులు పాల్గొన్నారు,

# మల్లన్న సన్నిధి లో ఉచిత గుండె వైద్య శిబిరం....



ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 16(అక్షరం న్యూస్)

ఓదెల మండలం లోనీ ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం దేవాలయ సిబ్బందికి ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించిన.కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి. శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరంలో ఆలయ ఆలయానికి వచ్చిన భక్తులకు బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆసుపత్రి డాక్టర్ దీక్షిత్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆలయసిబ్బందికి, స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించి. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని ఉచితంగా అందించినందుకు కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు .ఈ నేపథ్యంలో ఆలయంలో ఉన్న ఒగ్గు పూజారులకు మరియు నాయి బ్రాహ్మణులకు వైద్య శిబిరంలో ఈ పరీక్షలు వర్తించయ అధికారుల కైనా వైద్యం మాలాంటి వారికి లేదా అని కొన్ని విమర్శలు చేశారు అదేవిధంగా వైద్య శిబిరంపై కొంతమంది అసహనం వ్యక్తం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఆలయ ఈవో సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు వీరభద్రయ్య ఆసుపత్రి సిబ్బంది బి. హారీష్, శ్రీనివాస్ ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీలో ప్రతిభ చాటిన నాగమణి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / అక్టోబర్ 16/ అక్షరం న్యూస్ : పట్టణంలోని ఓ గృహిణి పంతులమ్మగా మారింది. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని రుజువు చేసింది. డీఎస్సీ పరీక్ష ఫలితాల్లో ఏకంగా జిల్లా 17వ ర్యాంకునే కైవసం చేసుకుంది. అద్వితీయమైన ప్రతిభతో భద్రాచలంకు చెందిన ఈ మహిళ రికార్డ్ స్థాయిలో మార్కులు పొందింది. ఇంకేముంది ఓ ఇంటి గృహిణి పంతులమ్మగా రంగ ప్రవేశం చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. భద్రాచలం పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదాన సమీపంలో నివాసం ఉంటున్న జెట్టి నాగమణి ఈ ఏడాది నిర్వహించిన డీఎస్సీ ఉపాధ్యాయ ఎంపిక పరీక్ష ఫలితాల్లో తనదైన శైలిలో రాణించి టీచర్ ఉద్యోగానికి ఎంపికైంది. డీఎస్సీ 2024 డిస్టిక్ 17వ ర్యాంకును కైవసం చేసుకోవడం గమనార్హం. మంగళవారం నిర్వహించిన కౌన్సిలింగ్ లో... దుమ్ముగూడెం మండలం శ్రీనగర్ కాలనీ ఎంపీపీఎస్ పాఠశాలలో ఎస్జీటీ టీచర్ గా పోస్టింగ్ వచ్చింది. చర్ల మండలం గుంపెనగుడం గ్రామానికి చెందిన నాగమణికి చిన్నప్పుడే వివాహం కావడంతో భద్రాచలంలో స్థిర నివాసం ఉంది. తన కుమారుడు సి డాట్ లో సైంటిస్టుగా పనిచేస్తుండగా, కుమార్తె ఉన్నత ఉద్యోగాల కోసం శిక్షణ పొందుతోంది తన భర్త సహాయంతో... వివాహం జరిగిన తర్వాత కూడా విద్యను కంటిన్యూ చేశానని ఈ సందర్భంగా నాగమణి పేర్కొంది. 2012, 2017 డిఎస్సి లో కొద్ది మార్కుల తేడాతో ఉద్యోగాన్ని కోల్పోయానని ఈసారి ప్రణాళిక బద్ధంగా చదివి సాధించానని ఆనందోత్సవాల మధ్య వెల్లడించింది. గృహిణి పంతులమ్మగా మారటంపై నాగమణిని పలువురు ప్రశంసిస్తున్నారు

# పరామర్శ



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 16(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో ఈనాడు రిపోటర్ దాసరి రమేష్ తల్లి దాసరి రాధమ్మ ఇటీవల మరణించగా దశదినకర్మకు హాజరై ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆళ్ల సుమన్ రెడ్డి , చికెట్ల మొండయ , సొప్పరి రాజయ్య, రమేష్, బైరి రవి , తల్లపెల్లి సదయా ,అల్లం సతీష్ , గడ్డం బన్నీ, బోడకుంటీ చిన్న స్వామి, రంజిత్ ,వేల్పుల సదయా, తల్లపెల్లి సదయా,తో పాటు తదితరులు పాల్గొన్నారు....

# హెూమ్ వర్క్ చేయలేదని విద్యార్థినీ చితకబాదిన ఉపాధ్యాయుడు




భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/ అక్టోబర్.16/అక్షరం న్యూస్‌బీ దసరా సెలవుల్లో ఇచ్చిన హెూమ్ వర్క్ చేయలేదని 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని లెక్కల టీచర్ చితకబాదాడు. ఈ సంఘటన కొత్తగూడెం పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం కొత్తగూడెం పట్టణ అశోక్ నగర్ కాలని కి చెందిన చైతన్య 17వ వర్డులోని ప్రగతినగర్ మానస వికాస్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. కాగా దసరా సెలవుల్లో ఇచ్చిన హెూమ్ వర్క్ చేయలేదని టీచర్ బుధవారం చిన్నారి చైతన్య ను తీవ్రంగా కొట్టాడు. దీంతో బాలుడి వీపు మీద ఎర్రగా వాతలు తెలాయి. దీంతో విద్యార్థి నొప్పులు భరించలేక ఇంటి వెళ్లాడు. కాగా ఇంటి వద్ద ఏడుస్తుండగా గమనించిన తల్లిదండ్రులు చైతన్య ను అడగగా సార్ కొట్టాడని చెప్పడంతో తల్లిదండ్రులు తీవ్ర మనస్థాపం చెందారు. ఇక తల్లిదండ్రులు విషయాన్ని పాఠశాల ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లగా ఉదయం మాట్లాడుదామని తెలపగా, ఉదయం పాఠశాలకు వెళ్లి అక్కడి సీసీ ఫుటేజ్ పరిశీలించగా లెక్కల టీచర్ తన కుమారుడిని విచక్షణా రహితంగా కొట్టడం చూసి కలత చెందిన తల్లిదండ్రులు కొత్తగూడెం 3వ పట్టణ పోలీస్ స్టేషన్ లో టీచర్ పై ఫిర్యాదు చేసినట్టు వార్త.

# గుమ్లాపూర్, కాట్నపెల్లి గ్రామాల్లో ఐకీపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**-ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 16 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం లోని కాట్నపల్లి,గుమ్లాపూర్ గ్రామాల్లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో డీఎమ్ సివిల్ సప్లై సురేష్, డీఎస్వో అడిషనల్ డి ఆర్ డి ఓ సునీత , తహసీల్దార్ నవీన్ కుమార్,ఎంపీడీవో,స్పెషల్ ఆఫీసర్, ఐకెపి ఎపిఎం నర్మదా, సిసిలు శ్రీనివాస్, లక్షణ్ , గ్రామైక్య సంఘం సభ్యులు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి:అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -16(అక్షరం న్యూస్ )

రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర అందించి రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలక్టర్ ఖిమ్యా నాయక్ తెలిపారు.బుధవారం ముస్తాబాద్ మండలం పోతుగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారురైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలన్నారు. రైతులు ధాన్యాన్ని శుభ్రం చేసి కొనుగోలు కేంద్రానికి తీసుకు రావాలని కోరారు. తూకం సమయంలో రైతులు కొనుగోలు కేంద్ర ఇంచార్జి కు పట్టపాస్ బుక్ జీరాక్స్, ఆధార్ లింక్ కలిగిన బ్యాంకు ఖాతా జీరాక్స్ లను అందజేయాలని సూచించారు. ముందస్తుగా అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకుని రైతులు ధాన్యం తడవకుండా టాపర్లతో కొనుగోలు కేంద్రం వద్ద అప్రమత్తంగా ఉండాలని కోరారుప్రభుత్వం సన్నరకం ధాన్యానికి క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తుందని, అలాగే వాటి కోసం ప్రత్యేక కోనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు పండించి న చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమం లో ప్యాక్స్ చేర్మెన్ తన్నీరు బాపు రావు,తహసీల్దార్ సురేష్ మార్కెట్ కమిటీ చేర్మెన్ తలారి రాణి,మాజీ జడ్పీటీసీ గుండం నర్సయ్య, ఏనుగు వేణు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాగం కుమార్,శంకర్,బద్ది పడిగే ప్రతాపరెడ్డి,లకావత్ మున్నీయా నాయక్,

సొసైటీ సిఈఓ కృష్ణ , సొసైటి సిబ్బంది, కొనుగోలు కేంద్రం ఇంచార్జిలు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో ఎడతెరిపి లేని వర్షం

తిరుమల,అక్టోబర్16((అక్షరం న్యూస్ )

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. వాయవ్య దిశగా గంటకు 10 కిలో మీటర్ల వేగంతో కదులుతున్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. గురువారం తెల్లవారు జామున చెన్నై, నెల్లూరు మధ్య తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. వాయుగుండం ప్రభావంతో దక్షిణి కోస్తా, రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లోని తీర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. లోతట్టు ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. శ్రీకాళహస్తి %-% తడ మార్గంలో రాకపోకలు స్తంభించాయి. ఎగువ ప్రాంతాల వరదతో స్వర్ణముఖి నదిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. తిరుమల కనుమ రహదారుల్లో టీటీడీ అప్రమత్తమైంది. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శ్రీవారి పాదాలు, ఆకాశగంగకు భక్తులు వెళ్లకుండా నిలిపివేశారు.

# దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా

- కబ్జా చేసిన భూమిలో పౌల్ట్రీఫారం ఆవుల షెడ్డుల ఏర్పాటు
- పక్కనే ప్రభుత్వ పాఠశాల: దుర్వాసన భరించలేక పోతున్న విద్యార్థులు ఉపాధ్యా యులు
- ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు
- ఆర్డిఓ మన్నే ప్రభాకర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేసిన గ్రామస్తులు



కామారెడ్డి జిల్లా/లింగంపేట్: ఎల్లారెడ్డి/అక్టోబర్ 16/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి డివి జన్ లింగంపేట మండల కేంద్రంలోని మోతే గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణయ దేచ్ఛగా కొనసాగుతుంది ప్రభుత్వ భూము లనుగుర్తించిన అక్రమార్కులు ప్రణాళిక బ ద్ధంగా వాటిని కబ్జాచేస్తున్నారు గ్రామస్తులు ఎన్ని ఫి ర్యా దు లు చే సి న అ ధి కా రు లు వ మా త్ర ం పట్టించుకోవడంలేదనివారువాపోతున్నారు బుధవారం మోతే గ్రామానికి చెందిన గ్రామ స్తులు ఆర్డీవో మన్నే ప్రభాకర్ ను కలిసి విన తి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన పై డి నారాయణ రెడ్డి పైడిసంజీవరెడ్డి కే సా యగౌడ్ అనే ముగ్గురువ్యక్తులు కలిసి సర్వే నెంబర్ 537లో కొంత భూమిని అక్రమంగా కబ్జాచేసి కోళ్ల ఫారం ఆవుల షెడ్డు లను వే సుకొని కొంత భూమిని వ్యవసాయానికి వి నియోగిస్తున్నారు వీరు ఆక్రమించి నిర్మించి న కోళ్ల ఫారం ఆవుల షెడ్డు దగ్గరలోనే ప్రభుత్వ పాఠశాల ఉంది పాఠశాలలో చదివే వి ద్యార్థులు ఉపాధ్యాయులు దుర్వాసన భ రించలేకపోతున్నారు దీనిపై విద్యార్థుల త ల్లి దండ్రులు ఎన్ని ఫిర్యాదులుచేసిన సం బంధిత అధికారులు పట్టించుకోవడం లేద ని వారుఆవేదన వ్యక్తంచేశారు ఇప్పటికైనా అధికారులుస్పందించి వెంటనే ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకొని పాఠ శాలకు దగ్గరలో ఉన్న పౌల్ట్రీ ఫారం ఆవుల షెడ్ ను తొలగించాలని గ్రామస్తులు కోరు తున్నారు.

## ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు.. నేత్రపర్వంగా శివకేశవుల కళ్యాణ మహెూత్సవాలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -16(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ శివకేశవ ఆలయంలో ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వెంకటేశ్వర ఆలయంలో అర్చకులు విజయసారథి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం, వేద పండితులు పోతుకూచి పార్థసారథి, హరీష్ శర్మ పంతులు శ్రీ ఉమామహేశ్వరుల కళ్యాణ మహెూత్సవాన్ని నేత్రపర్వంగా మంగళ వాయిద్యాలు వేద మంత్రాల మధ్య కళ్యాణ మహెూత్సవాన్ని జరిపారు. దీనికి ముందుగా స్వామివారికి కళ్యాణ అనంతరము ఓడిబియ్యం సమర్పణ భక్తులకు తీర్థప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణ మహెూత్సవాన్ని భక్తులు వీక్షించి భక్తితో పారవశ్యం చెందారు. ఆలయాలు శివకేశవ స్మరణతో మారుమోగాయి. మహిళలు మంగళహారతులతో తరలివచ్చి దేవత మూర్తులకు నీరాజనం గ్రామం పాడిపంటలతో విలసిల్లాలని మొక్కుకున్నారు. ఆలయ చైర్మన్ దేవయ్య, ఆలయ కమిటీ ప్రతినిధులు ఆగుల్ల రాజేశం, కూర సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన కాదు..ప్రజలను ఏకం

**దేశమంతా ఒక్కటే అన్న భావన రావాలి**

**ఉమ్మడి పౌరస్మృతితోనే అది సాధ్యం**



న్యూఢిల్లీ,అక్టోబర్16((అక్షరం న్యూస్ )

కులాల కుంపట్లు రగిలించడమే లక్ష్యంగా రాజకీయాలు నడుస్తున్నాయి. బిసి కులగణనే ఇందుకు నిదర్శనం.దేశంలో పౌరులంతా ఒక్కటే అన్న భావన రాకుండా రాజకీయ పార్టీలు చాలా తెలివిగా తమ చాతుర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. ప్రజల్లో కులమతాలు, వర్గ విభేదాలు లేకుండా అంతా భారతీయులమే అన్న భావన లేకుండా చేస్తున్న వారిలో విపక్షాలు ముందు వరసలో నిలుచున్నాయి. అందుకే వారు తమ ఓటు బ్యాంక్ రాజకీయాలను ప్రయోగిస్తున్నారు. ప్రజలు ఎప్పటికీ ఒక్కటి కాకుండా చూసుకోవడం వాటి లక్ష్యంగా కనిపిస్తోంది. ఉమ్మడి పౌరస్మృతి విషయంలో రాజకీయపార్టీలు అనుసరిస్తున్న తీరు దేశద్రోహ చర్యగానే భావించాలి. ఎందుకంటే ఏ దేశంలో అయినా ప్రజలందరికీ ఒకేరకమైన హక్కులు ఉంటాయి. ఒకే రకమైన చట్టాలు ఉంటాయి. కానీ ఏం దౌర్భాగ్యమో భారత్‌లో మాత్రమే ఇలా వేర్వేరుగా చట్టాలు ఉంటాయి. ఉండాలని కమ్యూనిస్ట, కాంగ్రెస్ పార్టీలు కోరుకుంటున్నాయి కూడా. చట్టాలు ఒకేరకంగా ఉండడానికి వీలులేదన్న కుత్సిత భావనలో రాజకీయపార్టీల నేతలు ఆలోచిస్తున్నారు. ఈ విషయంలో కమ్యూనిస్టులంత గోడవాటం గాళ్లు ..దేశంలో మరొకరు ఉండరు. చైనా, రష్యా, క్యూబా గురించి మాట్లాడుతున్న ఎర్ర జెండా వాళ్లకు భారత్‌లో మాత్రం ప్రజలందరి రక్తం ఒక్కటే అన్న సోయి ఉండదు.ఎవరి రక్తం వారిదే అన్న వాదన లో ఉంటారు. ఉపన్యాసాలు ఇచ్చే సమయంలో మాత్రం మనమంతా ఒక్కటే.. మనందరిలోని రక్తమంతా ఒక్కటే అంటారు. కులమతాల అడ్డుగోడలు తొలగాలనేది వారే.. కులమాతాలకు అనుగుణంగా చట్టాలు ఉండాల్సింది అని పట్టుబడేది వారే.ఇలా అయితే దేశం మరో వందేళ్లయినా అభివృద్ధి చెందదని గుర్తించాలి. కమ్యూనిస్టులు.. వారిని అనుసరిస్తున్న వారు తమ ఆలోచనా ధోరణి బూజుపట్టిందన విషయం తెలుసుకోవడం లేదు. ఉమ్మడి పౌరస్మృతి విషయంలో వారు ఆడుతున్ననాటకాలు దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి తప్ప మరోటి కాదు. మతపరమైన ఆచారాలు, సంప్రదాయాలకు అతీతంగా దేశంలోని పౌరులందరికీ ఒకే చట్టం వర్తించాలన్నది బిల్లు లక్ష్యం. నిజానికి మతాచారాలు ఎవరికి వారు నిర్వహించుకోవచ్చు. మర్డర్లు, రేపులు, దొంగతనాలు, పెళ్లిల్లు చేసుకునే సమయంలో చట్టం అందిరికీ ఒకేలా ఉండాలి. అంటే.. పెండ్లిళ్లు, విడాకులు, వారసత్వం, దత్తత, జీవన భృతి అంటే..భరణం, మనోవర్తి, ఇతరత్రా మొదలైన అన్ని అంశాల్లో కుల, మత, వర్గాలకు అతీతంగా పౌరులందరికీ ఒకే చట్టం ఉండాలన్న విశాల దృక్పథాన్ని విపక్షాలు అడ్డుకుంటున్నాయని గుర్తించాలి. నిజానికి దేశంలో ఇప్పటి వరకు మతపరమైన చట్టాలే ఉన్నాయి. హిందూ వివాహ, వారసత్వ చట్టాలు, షరియా లాంటి ముస్లిం పర్సనల్ చట్టాలు అమలవుతున్నాయి. వీటివల్ల ఎన్ని గందరగోళాలు వస్తున్నాయో చూస్తూనే ఉన్నాం. అందరిదీ ఒకే రక్తం అంటున్న వారు అందరికీ ఒకే రకమైన న్యాయం,చట్టం ఉండాలన్న సోయిని మరచి వ్యవహరిస్తున్నారు. మన దేశం ఒక లౌకిక రాజ్యంగా ఉండాలని, సర్వమత సమానత్వాన్ని పాటించాలని, అన్ని భాషలను గుర్తించి గౌరవించాలని రాజ్యాంగంలో అనేక అంశాలను చేర్చారు. కానీ ఇన్నేళ్లయినా కుల మతాల కారణంగా ప్రజలందరూ భయం భయంగా బతికే వాతావరణం దేశంలో చూస్తున్నాం. కులమతాలు వారి ఆచార వ్యవహారాలు ఇంటికే పరిమితం కావాలి. చట్టం ముందు అంతా ఒక్కటే అన్న భావనరావాలి. అంటే ఉమ్మడి పౌరస్మృతి ద్వారానే ఇది సాధ్యం అవుతుంది. భారత దేశ సమగ్రతను, సమ భావాన్ని గౌరవించే వాళ్ళందరూ ఏకోన్ముఖంగా పౌరస్మృతిని కోరాల్సిందే. నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత భారత దేశాన్ని ఐక్యంగా ఉంచాలని చేస్తున్నప్రయత్నాలకు అడుగడున్నా అడ్డుకుంటున్నారు. రాజ్యాంగానికి ప్రమాదం వచ్చిందని గగ్గోలు పెడుతున్నారు. వీరి మాటలు పట్టించుకుని ఉంటే కాశ్మీర్‌లో 370 రద్దయ్యేది కాదు. ఎందుకంటే వారికి ఓట్లు తప్ప దేశం గురించి పట్టదు. దేశాన్ని ఎందుకు విడదీశారో..మతప్రాతిపదిక ఎందుకు ఆ పనిచేశారో చర్చ చేయరు. భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా అమలు కావాలంటే ఏకభావన రావాలి. సమాన హక్కులు ఉండాలి. ప్రజలంతా ఒక్కటే అన్న భావన పాదుకొల్పాలి. ఇంకా పేదలను పేదలుగా, మైనార్టీలను ఇంకోరకంగా చూసే సంస్కృతి పోవాలి. దానిని వదిలి కులగణన చేయాలన్న తీరు సరికాదాడు. ప్రతి ఒక్కరూ మనమంతా ఒక్కటే అన్న భావన కోసం చేసే ఎలాంటి ప్రయత్నాన్ని అయినా స్వాగతించాల్సిందే. ప్రజా వ్యతిరేక చర్యలను రెచ్చగొడుతూ.. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్య మతాల పేర్లతో వైషమ్యాలను సృష్టిస్తూ భౌతికంగా దాడులు చేసుకునే వాతావరణాన్ని దూరం చేయాలి. అనేక భాషల ప్రజలు, అనేక మత విశ్వాసాలతో ఉన్నవారంతా కలసి మెలసి ఒకే రాజ్యంలో సహజీవనం చేసే సత్ సాంప్రదాయం భారత ప్రజల మధ్య ఉన్నది. అది ఇక నిరంతరంగా సాగాలి. జాతీయోద్యమంలో చీలిక తెచ్చేందుకు బ్రిటిష్ పాలకులు విభజించి పాలించు సూత్రంలో భాగంగా భారతీయ ప్రజల మధ్య హిందూ, ముస్లిం మతాల పేరుతో ప్రజల్ని విభజించే కార్యక్రమం చేసింది. రాజకీయ నాయకుల పుణ్యమా అని నేటికీ అదే కొనసాగు తోంది. అది పోవాలంటే ప్రజలంతా ఒక్కటే అన్న భావన రావాలి. ప్రజల్లో చట్టాల పట్ల గౌరవం ఉండాలి. నీకో చట్టం..నాకో చట్టం అన్న భావన ఉండరాదు. ప్రజల మధ్య ఐక్యత, దేశ సమగ్రత కాపాడుకోవడానికై అన్ని మతాలను సమభావనతో చూసేలా చట్టాలు ఉండాలి. మతాల ఆధారంగా చట్టాలు ఉండరాదు. ప్రజల ఆధారంగా చట్టాలు ఉండాలి. రాజకీయ పార్టీలు కళ్లు తెరవకుంటే నష్టపోయేది ప్రజలే. ప్రజలు ఈ విషయం లో రాజకీయ పార్టీలను నిలదీయాలి.

# కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు

- రబీ సీజన్‌లో పంటల కనీస మద్దతు ధర పెంపు
- కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ,అక్టోబర్16(((అక్షరం న్యూస్ )


మోడీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక ప్రకటనలు చేశారు. ఒకవైపు కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు కానుకగా ఇస్తూనే మరోవైపు రైతులకు కూడా ప్రభుత్వం భారీ దీపావళి కానుకగా ఇచ్చింది. వాస్తవానికి రబీ సీజన్‌లో పంటల కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)ని కేంద్రం పెంచింది. ఇందులో గోధుమ పంటకు క్వింటాల్‌కు రూ.150, ఆవాల పంటపై క్వింటాల్‌కు రూ.300 చొప్పున పెంచారు.రైతులకు దీపావళి కానుకగా రావి పంటల ఎంఎస్‌పిని కూడా పెంచాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. నివేదిక ప్రకారం.. మార్కెటింగ్ సీజన్ 2025-26 కోసం ప్రభుత్వం రబీ పంటలకు కొత్త కనీస మద్దతు ధర (%మీÊ్రా%)ని నిర్ణయించింది. ఇందులోభాగంగా గోధుమల ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.150 పెంచి రూ.2,425కి చేరుకుంది. ఇది ఇప్పటివరకు క్వింటాల్‌కు రూ.2,275గా ఉంది. ఆవాలపై ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ.300 పెంచి క్వింటాల్‌కు రూ.5,650 నుంచి రూ.5,950కి పెరిగింది. అదేవిధంగా, కందుల ఎంఎస్‌పిని క్వింటాల్‌కు రూ.210 పెంచాలని నిర్ణయించారు. దాని కొత్త ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.5,650గా మారింది. ఇది గతంలో క్వింటాల్‌కు రూ.5440గా ఉంది. ఇది కాకుండా కందులుపై ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.275 పెంచి క్వింటాల్‌కు రూ.6,425 నుంచి రూ.6,700కి పెంచారు. కుసుమ ధర రూ.5,800 నుంచి రూ.140 పెరిగి రూ.5,940కి చేరింది.రైతులకు వారి పంటలకు ప్రభుత్వం హామీ ఇచ్చే కనీస మద్దతు ధర ఎమ్ఎస్పీ అంటారు. ప్రభుత్వం రైతుల నుంచి పంటలను కొనుగోలు చేసే ధర ఇది. పంటల ధరల్లో హెచ్చుతగ్గుల వల్ల నష్టాల నుంచి రైతులను రక్షించడమే దీని లక్ష్యం. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ .. రైతుల సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉందన్నారు. పంజాబ్-హర్యానా సరిహద్దులో ఉన్న రైతుల గురించి కూడా ప్రస్తావించారు. రైతుల సంక్షేమానికి పూర్తి కట్టుబడి ఉన్నామని, రైతులకు మేలు చేసే అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు.

## ఆర్ఎస్ఎస్‌ను నిషేధించాలి

**భారత దౌత్యవేత్తలపై ఆంక్షలు విధించాలి**

**కెనడా సిక్కు నేత, ఖలిస్తాన్ అనుకూల వాది జగ్మీత్ సింగ్ 1**

న్యూఢిల్లీ,అక్టోబర్16((అక్షరం న్యూస్ )



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)పై నిషేధం విధించాలని కెనడా సిక్కు నేత, ఖలిస్తాన్ అనుకూల వాది జగ్మీత్ సింగ్ డిమాండ్ చేశారు. భారత దౌత్యవేత్తలపై కూడా ఆంక్షలు విధించాలని మంగళవారం ఒట్టావాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ భారత్‌కు చెందిన హింసాత్మక, తీవ్రవాద, ఉగ్రవాద సంస్థ అని, అది కెనడాతో పాటు ఇతర దేశాలలో కూడా కార్యకలాపాలు నిర్వహిస్తుందని, ఆ సంస్థపై నిషేధం విధించాలని అన్నారు.

భారత ప్రభుత్వం, ముఖ్యంగా మోడీ ప్రభుత్వం కెనడాలో దౌత్యవేత్తల ద్వారా క్రిమినల్ చర్యలకు పాల్పడుతోందని అన్నారు. కెనడియన్ నివాసాలపై, వ్యాపారాలపై కాల్పులు జరపడం, కెనడియన్లను చంపడం వంటి నేరపూరిత చర్యలు చేపడుతోందని, ఇది చాలా తీవ్రమైన అంశమని అన్నారు. కెనడియన్ల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్త చేస్తూ%ౄ% తమ దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. తాను దేశాన్ని ప్రేమిస్తున్నానని, తమ దేశ ప్రజాస్వామ్యం, ప్రజలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. భారత్‌పై ఒత్తిడి పెంచేందుకు అమెరికా, బ్రిటన్ అన్ని మిత్రదేశాల సాయం తీసుకోవాలని అన్నారు. కెనడియన్‌లను రక్షించడానికి తీసుకోవాల్సిన ఇతర చర్యలను చర్చించేందుకు పబ్లిక్ సెక్యూరిటీ కమిటీ అత్యవసర సమావేశాన్ని నిర్వహించాలని అభ్యర్థించారు. న్యూ డెమొక్రటిక్ పార్టీ (ఎన్‌డిపి) నేత అయిన జగ్మీత్ సింగ్ గతంలో పాలక జస్టిన్ ట్రూడో ప్రభుత్వానికి మద్దతు ప్రకటించారు. సిక్కు నేత నిజ్జార్ హత్యలో కొందరు భారత దౌత్యవేత్తల ప్రమేయం ఉందని రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ (ఆర్‌సిఎంపి) ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటన వెలువడిన మరుసటి రోజు జగ్మీత్ సింగ్ ఈ ప్రకటన చేశారు. ఈ ఆరోపణలను భారత్ ఖండించింది. తీవ్రవాద సంస్థలకు కెనడా ఆశ్రయమిస్తుందని, వేర్పాటువాద చర్యలను ప్రోత్సహిస్తుందని భారత్ మండిపడింది.

## ఏపీలో పలు ఛానళ్లపై అనధికార నిషేధం విధింపు!

అమరావతి,అక్టోబర్16(అక్షరం న్యూస్ )

: మీడియా రంగం కలుషితం అయింది.ఇప్పుడు మీడియా రాజకీయ పార్టీలకు అనుగుణంగా మారిపోయింది.మీడియాలో ప్యాకేజీల పర్వం నడుస్తోంది.ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా..కొత్త పుంతలు తొక్కింది. అంతవరకు ఓకే కానీ.. వాటి నిర్వహణ కూడా కష్టతరంగా మారింది. ఈ క్రమంలో మీడియా ఏదో ఒక రాజకీయ పార్టీపై ఆధారపడక తప్పలేదు.ఏపీలో సైతం మీడియా విభజన జరిగిపోయింది. టిడిపికి అనుకూలంగా వ్యవహరించే మీడియాను ఎల్లో మీడియా గాను.. వైసీపీకి అనుకూలంగా వ్యవహరించేది నీలి మీడియా గాను..అవసరాలకు తగ్గట్టు నడుచుకునేవి తటస్థ మీడియా గాను విభజనకు గురయ్యాయి. అయితే రాజకీయ పార్టీలు మాదిరిగా.. ప్రభుత్వానికి, పాలకుల ఆగ్రహానికి మీడియా బాధితురాలిగా మిగులుతుండడం ఆందోళన కలిగిస్తోంది. వైసీపీ అధికారంలోకి వస్తే ఫలానా మీడియాను.. టిడిపి అధికారంలోకి వస్తే ఫలానా మీడియాను నిషేధిస్తారు అన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వైసీపీ హయాంలో ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, మహా టీవీ వంటి వాటిని నిషేధించారని అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే అది అధికారికంగా నిషేధించకపోయినా.. కేబుల్ ఆపరేటర్ల ద్వారా వాటిని నియంత్రించే ప్రయత్నం చేశారన్నది వాస్తవం. అప్పట్లో బాధిత మీడియాతో పాటు టిడిపి సైతం దీనిపై ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పుడు అదే టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత.. వైసిపి అనుకూల మీడియాపై నిషేధం విధిస్తున్నారన్న టాక్ నడుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో సాక్షి, టీవీ9, ఎన్టీవీ పై అనధికార నిషేధం నడుస్తుందని.. కేబుల్ ఆపరేటర్ల ద్వారా నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. వైసిపి తాజాగా ఒక ట్వీట్ పెట్టింది. రాష్ట్రంలో మూడు మీడియా ఛానళ్లను నిషేధించారని ఆరోపిస్తోంది. తన అధికారిక ట్విట్టర్లో ఓ పోస్టు వైరల్ గా మారుతోంది.' సీఎం చంద్రబాబు నియంతలా వ్యవహరిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషించే మీడియాను అణచివేస్తున్నారు. అధికార దుర్వినియోగం, అవినీతిని ప్రశ్నిస్తున్నందుకు టీవీ ఛానల్ పై కక్ష కట్టారు. తెలుగు నాట అత్యంత ప్రజాదరణ పొందిన సాక్షి టీవీ, ఎన్ టీవీ, టీవీ9 న్యూస్ ఛానల్ లపై చంద్రబాబు కత్తి కట్టారు. రాష్ట్రంలో ఎక్కడ ఈ చానళ్లు ప్రసారం కాకూడదని ఆదేశాలు ఇచ్చారు. ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ కేబుల్ ఆపరేటర్లు ఆయా ఛానల్ ప్రసారాలను నిలిపివేశారు

# దేశవ్యాప్తంగా 9 మంది వీఐపీలకు ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ తొలగింపు

**కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు**

న్యూఢిల్లీ,అక్టోబర్16(అక్షరం న్యూస్ )



హైరిస్క్ జాబితాలో ఉన్న 9 మంది వీఐపీలకు నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్(ఎన్ఎస్‌జీ) కమాండోలను విత్ డ్రా చేసుకుని వారి స్థానంలో సీఆర్‌పీఎఫ్ కమాండోలకు బాధ్యతలు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించినట్లు అధికారిక వర్గాలు బుధవారం తెలిపాయి. హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బందితో కూడిన తాజా బెటాలియన్‌ను కూడా మంజూరు చేసింది. ఇటీవల పార్లమెంట్ సెక్యూరిటీ విధుల నుంచి ఉపసంహరించుకోబడిన సీఆర్‌పీఎఫ్-వీఐపీ సెక్యూరిటీ వింగ్‌ని ప్రముఖుల భద్రత కోసం వినియోగించనున్నారు. ప్రస్తుతం దేశంలో ఎన్ఎస్‌జీ 'బ్లాక్ క్యాట్' కమాండోల భద్రతలో 9 మంది వీఐపీలు ఉన్నారు. వీరందరికి కూడా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్‌పీఎఫ్)తో భద్రత కల్పిస్తారు. ఈ తరహా "జెడ్ ప్లస్" కేటగిరీలో ఉన్నవారిలో ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, యూపీ మాజీ సీఎం మరియు బీఎస్పీ అధినేత్రి మాయవతి, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీరియర్ బీజేపీ నేత ఎల్‌కే అద్వానీ, కేంద్ర షిప్పింగ్ మంత్రి సర్బానంద సోనోవాల్, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం రమణ్ సింగ్ ఉన్నారు. జమ్మ కాశ్మీర్ మాజీ సీఎం గులాం నబీ ఆజాద్, ఎన్సీ నేత ఫరూఖ్ అబ్దుల్లా వంటి ప్రముఖులు కూడా ఈ సెక్యూరిటీ కవర్‌లో ఉన్నారు. ఆరు వీఐపీ సెక్యూరిటీ బెటాలియన్లు కలిగిన సీఆర్‌పీఎఫ్, దీని కోసం ఏడో బెటాలియన్‌ని స్వీకరించాలని కోరింది. తాజా బెటాలియన్ కొన్ని నెలల క్రితం పార్లమెంట్ రక్షణగా ఉండేది. గతేడాది పార్లమెంట్‌లో సెక్యూరిటీ ఉల్లంఘటన తర్వాత, సీఆర్‌పీఎఫ్‌ని తీసేసి పార్లమెంట్ రక్షణని సీఐఎస్ఎఫ్‌కి అప్పగించారు. కొత్త టాస్క్‌ని చేపట్టడం కోసం ముఖ్యమంత్రి భద్రతను ఎన్ఎస్‌జీ నుంచి సీఆర్‌పీఎఫ్‌కి మార్చడానికి ఆంధ్రప్రదేశ్ పోలీస్ టీం ఇటీవల ఢిల్లీ వెళ్లినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సమాచారం ప్రకారం.. ఈ తొమ్మిది మందిలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సీఆర్‌పీఎఫ్ చేపడుతున్న అధునాతన భద్రతా అనుసంధాన(ఏఎస్ఎల్) ప్రోటోకాల్‌ని కలిగి ఉంటారని తెలుస్తోంది. ఏఎస్ఎల్ ప్రోటోకాల్ ప్రకారం.. వీఐపీలు సందర్శించాల్సిన ప్రదేశం మొత్తం భద్రతా అధికారుల నిఘాలోకి వెళ్లిపోతుంది. ఇలాంటి ప్రోటోకాల్ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, గాంధీ కుటుంబంలోని ముగ్గురితో సహా ఐదుగురికి ఈ ప్రోటోకాల్ ఉంది. యాంటీ టెర్రర్ ఆపరేషన్స్ నిర్వహించే ఎన్ఎస్‌జీ కమాండోలను ఇకపై పూర్తిగా టెర్రర్ ఆపరేషన్లపై దృష్టిసారించేలా చేయడం కేంద్ర ప్లాన్‌గా తెలుస్తోంది. వీరిని వీఐపీ భద్రత విధుల నుంచి తప్పించే ప్రణాళిక 2012లోనే తయారైంది. కేంద్రం ఎన్ఎస్‌జీని పునర్నిర్మాణం చేయాలని భావిస్తోంది. ఎన్ఎస్‌జి తీవ్రవాద వ్యతిరేక మరియు హైజాక్‌కి వ్యతిరేక ఆపరేషన్స్ చేయడానికి వీలు కలుగుతుంది. వీఐపీ భద్రతా నుంచి ఎన్ఎస్‌జీని విత్ డ్రా చేసిన తర్వాత 450 మంది భద్రతా బాధ్యతల నుంచి రిలీవ్ అవుతారు.

# మందుబాబులకు అందుబాటులోకి కొత్త లిక్కర్ విధానం

**పలు బ్రాండ్ల మందు అందుబాటులోకి ..**

**హర్షం వ్యక్తం చేస్తున్న మందుప్రియులు**

అమరావతి,అక్టోబర్16((అక్షరం న్యూస్ )



: ఏపీలో మందుబాబులు ఎన్నాళ్లనుంచో కొనసాగుతున్న ఎదురుచూపులకు తెరపడింది. నూతన మద్యం పాలసీ అమలులోకి రావటంతో కొన్ని ఉద్రిక్త పరిస్థితుల తర్వాత కొత్తగా ప్రైవేటు వ్యక్తులు వేలంలో దక్కించుకున్న లిక్కర్ షారులు మందుబాబులకు నేటి నుంచి అందుబాటులోకి వచ్చాయి. దీంతో షాపుల యజమానులు వారానికి సరిపడా స్టాక్ ఏపీఎస్‌బీసీఎల్‌కు ఆర్డర్లు పెట్టారు. ప్రస్తుతం కొత్త లిక్కర్ షాపులు ఏపీ వ్యాప్తంగా పెట్టిన ఆర్డర్ల విలువ దాదాపు రూ.400 కోట్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఎక్కువ రేటుకు అన్ బ్రాండెడ్ లిక్కర్ తాగిన మందుబాబులు ప్రస్తుతం అన్ని బ్రాండ్ల మందు అందుబాటులోకి రావటంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే మరో పక్క చంద్రబాబు సర్కార్ సైతం కొత్త మద్యం పాలసీ ద్వారా ఆర్థిక సంవత్సరం రెండవ అర్ధ భాగంలో లిక్కర్ షాపుల లైసెన్సులు, అమ్మకాల రూపంలో రూ.20,000 కోట్లు ఆదాయంగా పొందనుందని విశ్లేషకులు అంచనా వేశారు. ఇదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం 3396 షాపుల వేలం కోసం దరఖాస్తుల రుసుము రూపంలో రూ.1,800 కోట్లను వసూలు చేసిందని వెల్లడైంది. గత ఏడాది లిక్కర్ అమ్మకాలతో రూ.30 వేల కోట్లు వచ్చాయి. ఇదే క్రమంలో ఏపీ సర్కార్ మద్యం అమ్మకాలపై 2 శాతం డ్రగ్ రీహ్యాబిలిటేషన్ సెస్ విధించాలని నిర్ణయించింది. ఇది మద్యం ప్రియులపై అదనపు భారంగా ఉండగా దీని ద్వారా మరో రూ.100 కోట్లు ప్రభుత్వానికి ఆదాయంగా రానుందని తెల్సుతోంది. ఇప్పటికే రౌండ్ ఆఫ్ చార్జీల రూల్స్ కొంత విమర్శలను అందుకుంటున్న సమయంలో సెస్ గురించి ఏపీ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే షారులు ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు తెరచి ఉంచేందుకు వీలు కల్పించింది. ఇదే క్రమంలో డిజిటల్ చెల్లింపులను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావటంపై ఉండి ఎంఎల్ఏ రఘురామ కృష్ణ రాజు సైతం హర్షం వ్యక్తం చేశారు. రాయల్ ఛాలెంజర్స్ విస్కీ క్వార్టర్ రూ.230, 8%ూవీ% విస్కీ క్వార్టర్ రూ.230, మెక్ డొవెల్స్ విస్కీ క్వార్టర్ రేటు రూ.180, ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ క్వార్టర్ రూ.150గా ఉన్నాయి. ఇదే క్రమంలో మ్యాన్షన్ హౌస్ క్వార్టర్ ధర రూ.240, ఓల్డ్ మాంక్ రమ్ క్వార్ట్ రూ.230, కింగ్ ఫిషర్ స్ట్రాంగ్ బీర్ రూ.200 ఇలా చెప్పుకుంటూ పోతో కొత్త మద్యం అమ్మకాలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రస్తుతం షాపులు దక్కించుకున్న వారికి వారం రోజుల కోసం తాత్కాలిక లైసెన్సులు జారీ చేయబడ్డాయి. దీని తర్వాత పూర్తి స్థాయి రెండేళ్ల కాలానికి సంబంధించిన కొత్త లైసెన్సులను వ్యాపారులు అందుకోనున్నారు. 5 ఏళ్ల తర్వాత మంచి లిక్కర్ అందుబాటులోకి వస్తున్నందున ఏపీలో మందుబాబులో సంతోషంలో ఉన్నప్పటికీ సెజ్, రౌండాఫ్ వంచి చర్యలు భారాన్ని మోపుతున్నాయని చాలా మంది అంటున్నారు.ఇదే క్రమంలో ఏపీలో ప్రైవేటు వ్యక్తుకు లిక్కర్ షాపుల వేలంపాట ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. అయితే షాపులను దక్కించుకునే విషయంలో స్థానిక అధికార పార్టీ నేతల నుంచి సమస్యలు వస్తున్నాయనే ఆరోపణలు వచ్చిన వేళ సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారని తెలుస్తోంది. ఈ వ్యవహారంలో షాపులు దక్కించుకున్న వ్యక్తులకు ఇబ్బందులు కలిగిస్తే ఊరుకునేదేలేదని బాబు హెచ్చరించారు. దాదాపు 70 మంది ఎమ్మెల్యేలు ఈ విషయంలో ఇన్వాల్వ్ అయినట్లు ప్రస్తుతం తెలుస్తోంది.

# ఏపీలోని పలు జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్స్ హెచ్చరిక

నెల్లూరు,అక్టోబర్16(అక్షరం న్యూస్ )

బంగాళాఖాతంలో వాయుగుండం ముప్పు తీవ్రమౌతోంది. అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా కదులుతుండటంతో దక్షిణ కోస్తా జీల్లాలపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఇప్పటికే ఈ ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు పడుతున్నాయి. ఇకపై కూడా ఇదే పరిస్థితి కొనసాగనుండటంతో ఫ్లాష్ ఫ్లడ్స్ హెచ్చరిక జారీ అయింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో అప్రమత్తమైన అధికారులు ప్రజల్ని అలర్ట్ చేస్తున్నారు.వాయుగుండం కారణంగా ఏపీలోని నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్‌తో పాటు ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే ప్రమాదముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దక్షిణ కోస్తాలోని నెల్లూరు, ప్రకాశం, కడప, చిత్తూరు జిల్లాల్లో మెరుపు వరదలు వచ్చే అవకాశముంది. ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం తీర ప్రాంతాల్లోని మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. తీవ్ర అల్పపీడనం కాస్తా నిన్న అంటే మంగళవారం సాయంత్రానికి వాయుగుండంగా బలపడి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్రవైపుకు కదులుతోంది. రేపు పుదుచ్చేరి-నెల్లూరు మధ్య తీరం దాటవచ్చని అంచనా. ఈ క్రమంలో ఇవాళ, రేపు నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, కడప జిల్లాల్లోని ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడనున్నాయి. ఫలితంగా మెరుపు వరదలు సంభవించవచ్చు. ఎందుకంటే ఇప్పటికే రెండు రోజుల్నించి ఈ జిల్లాల్లో భారీ వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయి. అల్పపీడనం వాయుగుండంగా మారడంతో ఉమ్మడి నెల్లూరు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో రాత్రి నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఉరుములు , మెరుపులతో వర్షం పడుతుండటంతో ప్రజలు భయపడిపోతున్నారు. కావలిలో అత్యధికంగా 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షాలు, ఫ్లాష్ ఫ్లడ్స్ హెచ్చరికలతో విద్యా సంస్థలకు సెలవులు ఇచ్చేశారు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609